# మన నేషనలిస్ట్ వాయిస్
## తెలుగు దిన పత్రిక

RNI : TGTEL / 25 / A4284

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 142 | 19 ఆదివారం, ఏప్రిల్ 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



రిపోర్టర్లు కావలెను

మన నేషనలిస్ట్ వాయిస్

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.


## పులి బయటకు వస్తే..ఎన్ని మేకలన మింగిందో చెబుతాం

### ఎన్ని ఆవులను తిన్నదో బయటపెడతాం

### కెసిఆర్ జగిత్యాల సభపై పిసిసి చీఫ్ సెటైర్లు

హైదరాబాద్,ఏప్రిల్18నేషనలిస్ట్ వాయిస్

పులి బయటకు వస్తే సంగతి చెబుతామని పరోక్షంగా కెసిఆర్ ను ఉద్దేశించి టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. పులి ఎన్ని మేకలు తిన్నదో చెబుతామని.. పులి ఎన్ని ఆవులను మింగిందో చెబుతామని పేర్కొన్నారు. పులి ఆసరా తీసుకొని ఎన్ని పిల్లులు లాభపడ్డాయో బయట పెడుతామని వార్నింగ్ ఇచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జగిత్యాలలో పాల్గొనన్నున్న మీటింగ్‌పై మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పులి ఏం చేసిందో ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదీన అన్ని విషయాలు బయటపెడతామని హెచ్చరించారు. శనివారం గాంధీభవన్‌లో మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ పాత్రనే లేదని మహేశ్ గౌడ్ విమర్శలు చేశారు. బీజేపీ ఎంపీలు యాక్సిడెంటల్ లీడర్స్ అని ఆక్షేపించారు. మతాల మధ్య చిచ్చు, కులాల మధ్య చిచ్చు పెట్టడం తప్ప



# డీలిమిటేషన్‌కు మహిళా బిల్లు ముసుగు

- దక్షిణాదిని దెబ్బతీసే కుట్ర విఫలం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



హైదరాబాద్,ఏప్రిల్18నేషనలిస్ట్ వాయిస్

నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్రం ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు పార్లమెంట్‌లో దక్షిణ భారతదేశ ప్రాధాన్యాన్ని తగ్గిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటు ఇప్పటికే 2023లో ఆమోదించిందని, ఆ బిల్లుకు నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియతో ముడిపెట్టాల్సిన అవసరమే లేదని వ్యాఖ్యానించారు. నియోజక వర్గాల పునర్విభజనకు 2011 జనాభా లెక్కలను పరిగణలోకి తీసుకున్నా, తాజా జనాభా గణనను ప్రాతిపదికగా తీసుకున్నా దక్షిణ భారతదేశం తీవ్రంగా నష్టపోతుందని కేటీఆర్ అన్నారు. ఈ విషయం కేంద్రంలోని పాలకులకు కూడా బాగా తెలుసని చెప్పారు. రాజ్యాంగ సవరణకు అవసరమైన మూడింట రెండు వంతుల మెజారిటీని తాజా బిల్లు పొందలేదని స్పష్టంగా తెలిసినప్పటికీ, మోదీ ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టిందని విమర్శించారు.

# రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం ఆనందం

- దేశాన్ని విభజించే కుట్రలను ఆపారు
- వారందరికీ ఎన్నో కృతజ్ఞతలు
- ఎక్స్ వేదికగా స్టాలిన్ వెల్లడి

చెన్నై,ఏప్రిల్18నేషనలిస్ట్ వాయిస్

లోక్‌సభలో శుక్రవారం రాజ్యాంగ 131 సవరణ బిల్లు 2026 వీగిపోయింది. దీంతో నల్లచట్టమైన డీలిమిటేషన్‌ని కేంద్రం ఉపసంహరించుకుంది. డీలిమిటషన్ అనే నల్లచట్టానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు చేసిన పోరాటం పార్లమెంటులో విజయం సాధించిందని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అన్నారు. దానిని ఓడించినందుకు ఇండియా బ్లాక్ ఎంపీలకు, మహిళలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వీడియో పోస్టు చేశారు. నేను ఆనందంతో, నూతన శక్తితో మీ ముందు నిలబడ్డాను. డీలిమిటేషన్ అనే నల్లచట్టానికి వ్యతిరేకంగా మన పోరాటం విజయవంతమైంది. ఈ ప్రమాదాన్ని ఏడాది క్రితమే ఊహించి, ఈ విజయాన్ని సాధించడానికి అవసరమైన పనులన్నీ అప్పుడే మొదలుపెట్టాము. మొదట ముఖ్యమంత్రులు, ప్రతిపక్ష నాయకుల



సమన్వయ సమావేశంతో మొదలుపెట్టి, మొన్న మేము నల్లజెండా ఎగురవేసి నల్లచట్టం ప్రతిని దహనం చేశాము.

# దేశవ్యాప్తంగా మహిళలను ఏకం చేస్తాం

## బిజెపి ఎంపి లక్ష్మణ్ హెచ్చరిక

న్యూఢిల్లీ,ఏప్రిల్18నేషనలిస్ట్ వాయిస్



రాజ్యాంగ సవరణ బిల్లును వ్యతిరేకించి, మహిళల హక్కులను విపక్షాలు కాల రాశాయని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మహిళలు కదం తొక్కుతున్నారని అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దక్షిణాది ప్రజలు కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీలకు బుద్ధి చెబుతారని అన్నారు. ' మోదీకి ఆదరణ పెరుగుతుంది, భాజపా బలపడుతుందనే బిల్లును అడ్డుకున్నారు. మహిళలను చట్టసభలకు రాకుండా అడ్డుకున్నారు. దక్షిణాదికి అన్యాయం జరగదని చెప్పినా సాంకేతిక కారణాలతో మహిళా బిల్లును అడ్డుకున్నారు. దేశవ్యాప్తంగా మహిళలను ఏకం చేసి కాంగ్రెస్, విపక్షాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తాం. డీలిమిటేషన్, 131వ రాజ్యాంగ సవరణ బిల్లుల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపాదనను ఒక్క ఎంపీ కూడా పార్లమెంట్‌లో ప్రస్తావించలేదని లక్ష్మణ్ అన్నారు.

# ఎయిర్‌పోర్ట్ పనులు వేగవంతం చేయాలి

## ఎయిర్‌పోర్ట్ అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష



హైదరాబాద్,ఏప్రిల్18నేషనలిస్ట్ వాయిస్

తెలంగాణ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకుని వెళ్లాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ క్రమంలో వరంగల్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఎయిర్‌పోర్ట్‌ల నిర్మాణానికి ప్రభుత్వం కార్యాచరణను సిద్ధం చేసిందని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌ల నిర్మాణం వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు అవసరమైన భూ సేకరణ, సాంకేతిక అనుమతులు, మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేస్తున్నట్లు వెల్లడించారు.

# మహిళా బిల్లును అడ్డుకోవడం దురదృష్టకరం

## సమాధానం చెప్పకోలేని స్థితిలో విపక్షాలు

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు

న్యూఢిల్లీ,ఏప్రిల్18నేషనలిస్ట్ వాయిస్



నియోజకవర్గాల పునర్విభన బిల్లు, మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు పార్లమెంట్‌లో వీగిపోవడం దురదృష్టకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ బిల్లులను అడ్డుకోవడం చారిత్రాత్మక తప్పిదమని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు చరిత్రలో మహిళా ద్రోహులుగా మిగిలిపోతాయని విమర్శించారు. శనివారం ఢిల్లీలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఈ బిల్లులను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో ప్రజలకు ఇండియా కూటమి నేతలు చెప్పలేకపోయారని పేర్కొన్నారు. మహిళలకు కాంగ్రెస్ పార్టీ మరోసారి అన్యాయం చేసిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. 50 శాతం సీట్లు పెంచాల్సిన అవసరం ఉందని చెప్పామని, ఈ విషయంపై అన్ని పార్టీలతో తాము మాట్లాడామని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. లోక్‌సభలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి వాళ్లకు తెలియజేసే ప్రయత్నం చేశామని తెలిపారు. ఈ బిల్లులపై కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా ఒక పార్టీకి సంబంధించిన అంశం కాదని చెప్పిందని అన్నారు.

# రెండోవిడత రైతుభరోసా విడుదలకు సిద్ధం

## 20న కాటారాం సభలో విడుదల చేయనున్న రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్18నేషనలిస్ట్ వాయిస్



తెలంగాణ రైతులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'రైతు భరోసా'పథకం రెండో విడత నిధుల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది రైతులకు పెట్టుబడి సాయం అందనుంది.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమమే ధ్యేయంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. వానాకాలం సాగుకు అన్నదాతలు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో రైతు భరోసా నిధులు విడుదల చేయాలని సీఎం నిర్ణయించారు. భూపాలపల్లి జిల్లా కాటారంలో ఈనెల 20వ తేదీన నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ నిధులను విడుదల చేయనున్నారు. బటన్ నొక్కి నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి నగదును జమ చేయనున్నారు. రెండో విడత నిధుల విడుదల ద్వారా రాష్ట్రంలోని మెజారిటీ రైతులకు లబ్ది చేకూరనుంది. ప్రతి ఎకరానికి రూ. 6,000 చొప్పున పెట్టుబడి సాయం అందనుంది. ఈ విడతలో 45,11,947 మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.50 కోట్ల ఎకరాలకు ఈ సాయం వర్తించనుంది. ప్రభుత్వం రైతు భరోసా కోసం భారీగా నిధులను వెచ్చిస్తోంది. దీనికి సంబంధించిన గణాంకాలు కింది విధంగా ఉన్నాయి. ఇప్పటికే ప్రభుత్వం రూ. 3,590 కోట్లను రైతుల ఖాతాల్లో సక్సెస్‌ఫుల్‌గా జమ చేసింది. 20వ తేదీన రూ. 5,653 కోట్లు జమ కానున్నాయి. మొత్తం 73 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరనుంది. మిగిలిన రైతుల కోసం మూడో విడత నిధులను విడుదల చేయడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించింది.

## మహిళా బిల్లు అడ్డుకోవడం ముమ్మాటికి

# భ్రూణహత్యే

- కాంగ్రెస్,ఎస్పీ, తృణమూల్, డిఎంకెలదే ఈ బాధ్యత
- కుటుంబ పార్టీలతో మహిళలకు న్యాయం జరగదు
- అన్ని రాష్ట్రాలకు సమన్యాయం జరిగేలా సవరణ బిల్లు తెచ్చాం
- రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ దుష్ప్రచారం
- ఈ పాపం ఆ పార్టీలను వదిలి పెట్టదు...మహిళా శక్తి చూస్తూ ఊరుకోదు
- జాతిని ఉద్దేశించిన చేసిన ప్రసంగంలో మోడీ ఘాటు విమర్శలు



న్యూఢిల్లీ,ఏప్రిల్18నేషనలిస్ట్ వాయిస్

భారత నారీశక్తి ఎదగకుండా కాంగ్రెస్ తదితర విపక్షాలు అడ్డుకున్నాయని ప్రధాని మోదీ ఆక్షేపించారు. భారత మహిళల కలలను ధ్వంసం చేశారని విమర్శించారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన నేపథ్యంలో.. దేశ ప్రజలను ఉద్దేశించి శనివారం మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పారు. ఈ బిల్లును ఆమోదింప చేయకపోవడం తనకు బాధ కలిగించిందన్నారు. ఇది ముమ్మాటికీ భ్రూణ హత్యేనని అన్నారు. దేశ హితమే తమకు అత్యంత ముఖ్యమని, కొందరికి మాత్రం దేశం కంటే రాజకీయాలే ముఖ్యమని విమర్శించారు. దేశ హితం కోసం, నారీ శక్తి హితం కోసం బిల్లు తెచ్చామన్న ఆయన.. మహిళా శక్తిని ఈ దేశం ఇంకా చూడాల్సి ఉందన్నారు. స్వార్థ రాజకీయాల కోసం నారీ శక్తిని అడ్డుకున్నారని అన్నారు. మహిళా బిల్లును కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ అడ్డుకున్నాయని, అలాంటి కుటుంబ పార్టీలు మహిళలను ఎదగనీయవన్నారు. ఆ పార్టీలు ఓడించింది బిల్లును కాదు.. మహిళా శక్తిని. తమకు జరిగిన అన్యాయాన్ని మహిళలు ఎప్పటికీ మర్చిపోరు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు కలిసి మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయని అన్నారు. మహిళా బిల్లును అడ్డుకున్న పార్టీలకు తప్పకుండా శిక్ష పడుతుంది. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న పాపం వారిని వదిలిపెట్టదన్నారు. అన్ని విషయాలను మహిళలు గమనిస్తూనే ఉన్నారు. మహిళలు తమ హక్కు కోసం 40 ఏళ్లుగా పోరాడుతున్నారు. రిజర్వేషన్ల కోసం ఎందరో మహిళలు పోరాటం చేశారు. ఎంతో నిజాయతీతో తెచ్చిన బిల్లును ప్రతిపక్ష నేతలు అడ్డుకున్నారు. మహిళా బిల్లు క్రెడిట్ తీసుకోవాలని విపక్ష నేతలకు విజ్ఞప్తి చేశాం. అన్ని రాష్ట్రాలకు సమాన బలం దక్కేలా బిల్లు తీసుకొచ్చాం. మహిళా బిల్లును అడ్డుకొని విపక్షాలు భ్రూణహత్యకు పాల్పడ్డాయి.

# విద్యార్థులకు వీడ్కోలు పార్టీ





**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 18(నేషనలిస్ట్ వాయిస్):**

శ్రీ రామచంద్ర ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.పద్మ అధ్యక్షతన కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ విద్యా ప్రవీణ ఆధ్వర్యంలో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు పార్టీ కార్యక్రమం శనివారం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ వారి భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రకరకాల పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందించి విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి పాటలు నృత్యాలతో అందరినీ ఆకట్టుకున్నారు. అధ్యాపకులు విద్యార్థులకు భవిష్యత్తు గురించి విలువైన సూచనలు ఇచ్చి సమాజంలో మంచి స్థానం సంపాదించాలని ప్రేరణనిచ్చారు. విద్యార్థులు తమ కళాశాల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ గురువులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో కళాశాల ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పూర్ణ చంద్రరావు, డాక్టర్ కె.వనజ, పి.అనురాధ, డాక్టర్ ఏ.వెంకటేశ్వర్లు, డాక్టర్ జి.మధు, అంజనీ దేవి, వెంకటరమణ, లక్ష్మీ నారాయణ, నవీన్, ఏఓ శివ జ్యోతి, ఆఫీసు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించక తప్పదు

## జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్




**ఏప్రిల్ 18చెన్నూర్ (నేషనలిస్ట్ వాయిస్)**

2029లో మహిళా బిల్లును అమలు చేయాలని కోరుతూ ప్రవేశపెట్టిన బిల్లును తిరస్కరించిన కాంగ్రెస్ హిందీ కూటమి నాయకులు తగిన మూల్యం చెల్లించక తప్పదని భాజపా జిల్లా అధ్యక్షులు నగులూరు వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు చెన్నూరు మండలం కిష్టంపేట జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించి అనంతరం రాహుల్ గాంధీ ఇండికూటమి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1996 నుంచి నేటి వరకు మహిళా బిల్లును అమలు కాకుండా తాను స్వయంగా కుట్రలు చేస్తూ ఇతరులను కూడా బిల్లును అడ్డ గించమని ప్రోత్సహిస్తున్నది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని కాంగ్రెస్ పార్టీకి మహిళలకు రిజర్వేషన్ ఇవ్వడం ఇష్టం లేదని మరోసారి రుజువైందని అన్నారు.. 2013లో కాంగ్రెస్ పార్టీ రాజ్యసభలో మహిళా బిల్లు ప్రవేశపెడితే బహిరంగ మద్దతు ప్రకటించి రాజ్యసభలో బిల్లు పాస్ చేయించిన ఘనత భారతీయ జనతా పార్టీకి దక్కుతుందని కానీ ఆ బిల్లు అలా ఆమోదం పొందుతుందో అని భయంతో పార్లమెంటులో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టలేదని ఆయన అన్నారు.. బిజెపికి నిరంతరం మహిళల పట్ల ఉన్న ఆధారాభిమానాలతో నరేంద్ర మోడీ ప్రభుత్వం 2023లో ప్రవేశపెట్టి విజయం సాధించిన తరుణంలో 2029 లో అమలు చేయడానికి ప్రయత్నిస్తుంటే కాంగ్రెస్ మరోసారి అడ్డగించి 50 శాతం మహిళల ఆశలపై నీళ్లు చల్లిందని దీనికి కాంగ్రెస్ పార్ట హిండి కూటమి తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయనే హెచ్చరించారు.కార్యక్రమంలో మండల పట్టణ పార్టీ అధ్యక్షులు బుర్ర రాజశేఖర్ 18వ వార్డు కౌన్సిలర్ ఏతం శివకృష్ణ సీనియర్ నాయకులు ప్రాపర్టీ వెంకటేశ్వర్ రత్న లక్ష్మీనారాయణ రెడ్డి మహిళా నాయకురాలు ఎడ్ల స్వరూప రాణి ముత్యాల శ్రావణి చెన్నూరు మండల పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాణికరావు శంకర్ మండల నాయకులు కొఠారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి మాఫియా ఆగడం లేదా?

## గుట్టలే మాయం చేస్తున్న అక్రమ తవ్వకాలు....




**వికారాబాద్, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి, ఏప్రిల్,18**

వికారాబాద్ మండలంలో మట్టి మాఫియా దూకుడు రోజురోజుకు పెరుగుతోంది. కోటలగూడెం గ్రామంలో గుట్టను పూర్తిగా మాయం చేసేలా అక్రమంగా ఎర్రమట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండానే వందల సంఖ్యలో టిప్పర్లు మట్టిని తరలిస్తున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే పరిస్థితి గిరిగేట్పల్లి గ్రామంలో కూడా కనిపిస్తోంది. రోజు, రాత్రి తేడా లేకుండా ట్రాక్టర్లు, టిప్పర్లు ఎర్రమట్టిని తరలిస్తూ పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. ఈ అక్రమ తవ్వకాల వల్ల గుట్టలు కనుమరుగవడం, భూగర్భ జలాలపై ప్రభావం పడటం, భవిష్యత్తులో భూస్లైడింగ్ ప్రమాదాలు పెరిగే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. స్థానిక ప్రజలు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. మట్టి మాఫియాపై కఠిన చర్యలు తీసుకుని అక్రమ తవ్వకాలను వెంటనే అడ్డుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ఉపాధ్యాయుడి ఉదారత – నెల జీతాన్ని పాఠశాల అభివృద్ధికి విరాళం....

**చౌడాపూర్, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి, ఏప్రిల్,18**




చౌడాపూర్ మండల కేంద్రంలోని పురుషంపల్లి గ్రామంలో ఒక ఉపాధ్యాయుడు తన ఉదారతతో ఆదర్శంగా నిలిచారు. పురుషంపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న 2008 డీఎస్సీ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి, పాఠశాల అభివృద్ధి మరియు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం తన ఒక నెల జీతమైన రూ.31 వేల రూపాయలను విరాళంగా అందజేశారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు, పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధి కోసం ఈ నిధులను వినియోగించనున్నట్లు పాఠశాల నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండల నాయకులు ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. బి. వెంకటేష్ (మాల మహానాడు జిల్లా అధ్యక్షులు), పరిగి అశోక్ (అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు) మాట్లాడుతూ, పేద విద్యార్థుల పట్ల ప్రేమతో సహాయం చేయడం గొప్ప విషయం అని అభినందించారు. ఉపాధ్యాయుల మద్దతుతోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరగలరని పేర్కొన్నారు.ప్రాథమిక దశలోనే విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పిస్తే భవిష్యత్తులో వారు మంచి స్థాయికి ఎదుగుతారని ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువు భారం కాకుండా, వారిని ప్రోత్సహించడం తన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సల్మాబేగం మేడం, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మాజీ యాదయ్య, చాకలి యాదయ్య, ముదిరాజ్ సంఘ నాయకులు బోయిని బాలరాజ్, కుంటి సిద్దు, మధుచారి, మొగులయ్య, బ్యాగరి నరేష్, గ్రామ పెద్దలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## షీ టీం ఇంచార్జ్ నర్సింలు ఆధ్వర్యంలో....

## కోడంగల్ గర్ల్స్ హాస్టల్‌లో షీ టీం అవగాహన కార్యక్రమం...

**కొడంగల్, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి, ఏప్రిల్,18**

వికారాబాద్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీమతి స్నేహా మెహ్రా గారు, పరిగి డిఎస్పీ శ్రీ శ్రీనివాస్ గారి ఆదేశాల మేరకు శనివారం కోడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గర్ల్స్ హాస్టల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇన్‌చార్జ్ నర్సిములు, గారి సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళల భద్రత, చట్టాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, 100 డయల్, షీ టీం నంబర్ 181, సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై వివరించారు.అదేవిధంగా బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్‌లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం మరియు సైబర్ నేరాలపై (హెల్ప్‌లైన్ నం: 1930) విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్ హాస్టల్ వార్డెన్ వరలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అలాగే షీ టీం సభ్యులు సావిత్రి, శోభ పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ కౌన్సిలర్ రవి జన్మదిన వేడుకలు

## - శుభాకాంక్షల వెల్లువ...

**పరిగి, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి, ఏప్రిల్,18**

పరిగి పట్టణ 12వ వార్డు కౌన్సిలర్, బీఆర్ఎస్ నాయకులు వారాల రవి గారి జన్మదినం సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నివాసం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.పార్టీ నాయకులు మాట్లాడుతూ, వారాల రవి గారు ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజానాయకుడిగా పేరు సంపాదించారని పేర్కొన్నారు. వార్డు అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు.
ఈ సందర్భంగా వారాల రవి గారు మాట్లాడుతూ, ప్రజల ఆశీర్వాదాలతోనే ఈ స్థాయికి వచ్చానని, భవిష్యత్తులో కూడా ప్రజల సేవలో ముందుండాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





## తెలంగాణ జాగృతి పార్టీలో చేరిన చంద్రిక కర్ణాకర్




**సంగారెడ్డి (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి )ఏప్రిల్**

ఈరోజు హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో తెలంగాణ జాగృతి పార్టీ కార్యాలయంలో కల్వకుంట్ల కవిత గారి చేతుల మీదుగా జాగృతి పార్టీ కండువా కప్పుకున్న చంద్రిక కర్ణకర్ ఈ కార్యక్రమంలో కృష్ణ , జుట్టు సాయి, నితిన్, నర్సింలు, రమేష్, సాయి కాంత్ , అనిల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణను అవమానించిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వెంటనే క్షమాపణ చెప్పాలి

- తెలంగాణ ఆత్మగౌరవాన్ని పార్లమెంట్ సాక్షిగా అవమానించిన బీజేపీ...
- తెలంగాణ అంటే త్యాగంఅవమానిస్తే ప్రతిఘటన తప్పదు...
- ఏఐ ఎస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు ఈనపల్లి పవన్ సాయి...

**(ప్రజాసాక్షి) ఏప్రిల్ 18, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం మండలం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును దేశ విభజనతో పోల్చుతూ అవమానకర వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఏఐ ఎస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు ఈనపల్లి పవన్ సాయి డిమాండ్ చేశారు. శనివారం ఒక ప్రకటనలో పవన్ సాయి మాట్లాడుతూ దశాబ్దాల పాటు సాగిన ప్రజాస్వామ్య పోరాటం, వేలాది మంది అమరవీరులు త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆయన గుర్తు చేశారు. ఎవరి దయతో కాదు, వేలాది మంది విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, కళాకారులు, గిరిజనులు, సబ్బండ వర్గాలు చేసిన పోరాటాలతో, బలిదానాలతో సాధించుకున్న హక్కన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో శ్రీకాంత్ చారి, సిరిపురం యాదయ్య, కానిస్టేబుల్ కృష్ణయ్య, భోజ్య నాయక్, ప్రవీణ్ నాయక్ వంటి అనేకమంది అమరుల త్యాగాలు ఈ నేల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాయిని అలాంటి పవిత్ర పోరాటాన్ని భారత్–పాకిస్థాన్ విభజనతో పోల్చడం అత్యంత అవివేకమన్నారు. అయన వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని మండిపడ్డారు. తెలంగాణ పోరాట చరిత్ర తెలియకుండా మాట్లాడిన యం పి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. పార్లమెంట్ లో తెలంగాణపై ఇలాంటి వ్యాఖ్యలు వచ్చినప్పటికీ, తెలంగాణకు చెందిన ఎంపీలు మౌనంగా ఉండడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. తెలంగాణ అంటే త్యాగం, తెలంగాణ అంటే పోరాటం, తెలంగాణ అంటే స్వాభిమానానికి ప్రతీకని ఆ స్వాభిమానాన్ని కాపాడుకోవడానికి తెలంగాణ సమాజం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. బీజేపీ నాయకులు వెంటనే తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని రాష్ట్ర గౌరవాన్ని కాపాడే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని, అలాంటి సమయంలో మౌనం అనేది తెలంగాణ ప్రజల భావోద్వేగాలను అవమానించడమేనన్నారు. బీజేపీ పార్టీ నాయకులు పదేపదే తెలంగాణపై వ్యతిరేక భావజాలాన్ని వ్యక్తం చేస్తూ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. తేజస్వి సూర్య వ్యాఖ్యల పై బీజేపీ పార్టీ కూడా స్పష్టమైన వైఖరి ప్రకటించి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



# మహిళలకు కాంగ్రెస్ అన్యాయం చేసింది

- సుదగాని ఉదయ్ కిరణ్ బీజేవైఎం జిల్లా నాయకులు

**నేషనలిస్ట్ వాయిస్/ యాదాద్రి భువనగిరి ఏప్రిల్ 18**



మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న వైఖరిని యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా యువ మోర్చా నాయకులు సుదగాని ఉదయ్ కిరణ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బిజెవైఎం జిల్లా నాయకులు సుదగాని ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ, మహిళా బిల్లును కాంగ్రెస్ వ్యతిరేకించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ మహిళా వ్యతిరేకిగా బయటపడిపోయింది అని విమర్శించారు. దశాబ్దాలుగా మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే బిల్లును అడ్డుకున్న చరిత్ర కాంగ్రెస్‌ది. ఇప్పుడు బిల్లు ఆమోదం పొందిన తర్వాత కూడా సాకులు చెబుతూ, అమలును ఆలస్యం చేయాలని చూడడం కాంగ్రెస్ మహిళా వ్యతిరేక వైఖరికి నిదర్శనం అని ఆయన ఆరోపించారు. నారీ శక్తి వందన్ అధినియన్ ద్వారా దేశ ప్రధాని నరేంద్ర మోదీ మహిళలకు చారిత్రక అవకాశం కల్పిస్తే, దాన్ని కాంగ్రెస్ రాజకీయం చేసి మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోందని ఉదయ్ కిరణ్ మండిపడ్డారు. మహిళా సాధికారత విషయంలో కాంగ్రెస్ తీరును ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.

# రోడ్డు భద్రత పై అవగాహన

- వాహనదారులకు హెల్మెట్ల తప్పనిసరి ధరించాలి
- చండూరు ఎస్సై: శివకుమార్

**నేషనలిస్ట్ వాయిస్-చండూరు మండలం ఏప్రిల్ 18**

రోడ్డు భద్రతపై అవగాహనలో భాగంగా శనివారం నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలో స్థానిక బస్టాండ్ వద్ద ఎస్సై శివకుమార్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ వాహనదారులకు హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణాంతకరమని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని సూచించారు. వాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్,కారు సీట్ బెల్ట్ పెట్టుకుని,తమ ప్రాణాలను కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు,ప్రజలు పాల్గొన్నారు.




# వడ దెబ్బ మృతులకు 10లక్షలు ఎక్స్ గ్రేసియా ఇవ్వాలి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ఏప్రిల్ 18**




తెలుగు దేశం లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు: వడదెబ్బకు గురై మరణించిన వైరా మండలం విప్పలమడక గ్రామానికి చెందిన మేడా లక్ష్మి, చింతకాని మండలం నాగలవంచ గ్రామానికి చెందిన అమరబోయిన ధనలక్ష్మి కుటుంబాలకి పది లక్షల రూపాయలు చొప్పున ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని తెలుగు దేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. గ్రామీణ ప్రాంత ప్రజానీకానికి చట్టాల మీద సరైన అవగాహన లేక ఇన్సూరెన్స్ పథకాలలో సభ్యులుగా చేరరు. ఎన్నో ప్రజాకర్షణ పథకాలు అమలు చేస్తున్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు అవసరమైన పతకాలు అమలు చేయక పోవడం వలన, దానికి ప్రభుత్వం బాధ్యత వహించాలి. లక్షల రూపాయలు జీతం ఇస్తూ తమకు నచ్చిన రాజకీయ నాయకులను సలహాదారులుగా నియమించుకున్నాక, ఆ సలహా దారులు ప్రభుత్వానికి ఏమి సలహా ఇస్తున్నారు? పనికిరాని సలహాదారులు పెట్టుకున్న ప్రభుత్వం, ప్రజలకు అవసరమైన పతకాలు పెట్టలేనందుకు బాధ్యత వహించాలని, తక్షణమే బాధిత కుటుంబాలకు పది లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. లక్ష కోట్ల రూపాయల తో హైదరాబాద్ చుట్టుపక్కల హడావుడి చేస్తున్న ధనిక రాష్ట్రంలో ఖమ్మం జిల్లాలోని ఈ రెండు బలహీన వర్గాల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతున్నాం.

# అవినీతిపై చర్యలు తీసుకోవాలి

- అవినీతికి సహకరిస్తున్న ఉద్యోగులపై విచారణ చేపట్టాలి
- నంగారా భేరీ (ఎల్ హెచ్ పీఎస్) ఆధ్వర్యంలో అధికారులకు వినతి
- చర్యలు తీసుకుంటామని అధికారుల హామీ

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 18:**

గిరిజన గురుకుల విద్యాలయాల్లో జరుగుతున్న అవినీతిపై చర్యలు చేపట్టాలని, ఖమ్మం రీజియన్ అధికారి అరుణ కుమారితోపాటు అందులో సిబ్బంది నరేంద్ర, గణేష్ లపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ.. నంగారా భేరీ లంబాడీ హక్కుల పోరాట సమితీ (ఎల్ హెచ్ పీఎస్) ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సంబంధిత ఉన్నతాధికారులకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాణోత్ భద్రు నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు భూక్యా లాలు నాయక్ వినతి పత్రాలను అందజేశారు. ఈ అంశంపై గతంలో ఐటీడీఏ పీఓకు ఫిర్యాదు చేయడం జరిగిందని ఈ సందర్భంగా లాలు నాయక్, భద్రు నాయక్ తెలిపారు. గురుకుల విభాగంలో తాత్కాలిక ఉద్యోగుల నియామకంలో గిరిజన నిరుద్యోగులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు సంబంధిత అధికారులతో పాటు ట్రైబల్ వెల్ఫేర్ కమీషనర్ సంతోష్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సవ్యసాచీ ఘోష్ లకు వినతి పత్రాలు సమర్పించగా వారు సానుకులంగా స్పందించారని లాలు నాయక్, భద్రు నాయక్ ప్రకటించారు. వినతిపత్రలకు స్పందించిన అధికారులు సంబంధిత ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



# ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**నేషనలిస్ట్ వాయిస్జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18**

యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లపై సమీక్షలో కలెక్టర్ ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. రైస్ మిల్లర్ల నుంచి ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంక్ గ్యారంటీ తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో టెంట్లు, తాగునీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో పెట్టాలని ఆదేశించారు. నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. కూలీలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తెలిపారు. రైతులు తాము కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని పిలుపు నిచ్చారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా కేంద్రాలకు తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఆన్లైన్ ప్రక్రియ, మిల్లుల కేటాయింపు పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో డీఆర్డీఓ గీత, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ నరసింహ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, సహకార అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# నూతన సీసీ రోడ్డును ప్రారంభించిన చైర్మన్

**మెట్ పల్లి (ఏప్రిల్18) నేషనలిస్ట్ వాయిస్**

నూతన సీసీ రోడ్డును ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, శనివారం పట్టణంలోని వెల్లుల్ల రోడ్డు హిందూ స్మశాన వాటిక కామన్ ముందు నూతన సీసీ రోడ్డును మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ పురపాలక సంఘం జనరల్ ఫండ్ నుండి సిసి రోడ్డు నిర్మాణం ప్రారంభించడం జరిగిందని స్మశాన అభివృద్ధి కోసం నూతన పాలక మండలి అందరి సహకారంతో అభివృద్ధి చేస్తామని అలాగే ఎండాకాలంలో ప్రజలకు నీటి ఎద్దడి ఇబ్బంది కలగకుండా చూస్తామనన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బొడ్ల ఆనంద్,ధర్మపురి వేణు, జక్కం బాబు,దీకొండ విష్ణు,డిఈ నాగేశ్వరరావు,ఏఈ దీపక్,మైలారపు రాము తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో వడగాల్పుల ముప్పు ఎంపీడీవో కీలక సూచనలు

**పినపాక ప్రతినిధి. నేషనలిస్ట్ వాయిస్**



అశ్వాపురం: వేసవి కాలంలో తీవ్రంగా పెరుగుతున్న ఎండలు మరియు వడగాల్పుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో ముత్యాలరావు తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయాలు, మరియు ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి 24 గంటలు తాగు నీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఉపాధి హామీ కార్మికులు ఉదయం 11 గంటల లోపు పనులు పూర్తి చేసుకుని, మిగిలిన పనులను సాయంత్రం 4 గంటల తర్వాత కొనసాగించవలసిందిగా తెలిపారు. పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో వడదెబ్బపై అవగాహన కల్పించేందుకు లౌడ్‌స్పీకర్లు, సోషల్ మీడియా ద్వారా ప్రచారం నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, కార్మికులు మధ్యాహ్నం వేళల్లో ఎండలో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అధిక జ్వరం, తల తిరగడం, గందరగోళం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సేవలు పొందాలని సూచించారు. ప్రజలు తగినంత నీరు తాగుతూ, మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నేరుగా ఎండ తగలకుండా ఉండాలని సూచించారు. తేలికపాటి దుస్తులు ధరించడం మంచిదని పేర్కొన్నారు. దేవాలయాలు, పాఠశాలలు వంటి ప్రజా భవనాలను తాత్కాలిక నీడ కేంద్రాలుగా వినియోగించుకోవాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు మరియు ఆశా వర్కర్ల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వాటిని వినియోగించుకోవాలని కోరారు. మూగ జీవులు మరియు పశువుల రక్షణ కోసం గ్రామాల్లో నీడ, నీటి సౌకర్యాలు కల్పించాలని, నీటితొట్లు పునరుద్ధరించి శుభ్రమైన నీటిని నింపాలని సూచించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు సమన్వయంతో పని చేసి ప్రజల్లో అవగాహన పెంచి వడదెబ్బ నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ముత్యాలరావు కోరారు.

# సర్వేపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఎప్రిల్ 18**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్(యం)మండలం సర్వేపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా శనివారం సర్వేపల్లి అంగన్వాడి సెంటర్లో అంగన్వాడి సూపర్వైజర్ జీ వాణిశ్రీ మాట్లాడుతూ, బాలింతలు జీరో టు ఆరు సంవత్సరంల పిల్లలు వారు తీసుకోవలసిన ఆహారము వ్యాధి నిరోధక టీకాలు నెల నెల బరువులు తీసుకోవాలి గర్భవతి అయినప్పటి నుండి బిడ్డ రెండు సంవత్సరముల వచ్చేవరకు చాలా ముఖ్యమైన రోజులని అంగన్వాడి సెంటర్ సూపర్వైజర్ ఈ సమావేశంలో చెప్పారు. ఈ సమావేశంలో సీమంతం చేశారు. అంగన్వాడి సూపర్వైజర్ అంగన్వాడి టీచర్ పి. అండాలు,ఆయా. ఎస్ రజిత,అలివేలుఎస్ లావణ్య బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి - వివేకానంద బస్తీ

**మెట్ పల్లి (ఏప్రిల్18), నేషనలిస్ట్ వాయిస్**

ఈ నెల 19న వెల్లుల్ల రోడ్ విధిత్ రెడ్డి గార్డెన్స్ లో నిర్వహించే హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని హిందూ బంధువులు విజయవంతం చేయాలని శనివారం పట్టణంలోని వివేకానంద బస్తీ (కళానగర్,రామ్ నగర్,ఆదర్శ నగర్) హిందూ సమ్మేళనంలో భాగంగా సుమారు 300 బైకులతో మెట్పల్లి లో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వాడవాడలా చంద్రబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## ఖమ్మం జిల్లా టిడిపి శ్రేణులకు కేతినేని హరీష్ పిలుపు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ఏప్రిల్ 18**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఏప్రిల్ 20న జన్మదినం సందర్భంగా ఖమ్మం జిల్లా టిడిపి శ్రేణులకు వాడవాడలా ఘనంగా నిర్వహించాలని కేతినేని హరీష్ చంద్ర పిలుపునిచ్చారు, అలాగే జిల్లా టిడిపి కార్యాలయంలో ఉదయం 10 గంటలకు భారీ కేక్ కటింగ్, స్వీట్లు పంపిణీ కార్యక్రమం అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ, మరియు కార్యాలయం వద్ద గల వృద్ధాశ్రమంలో అన్న వితరణ మరియు కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం.నిర్వహించబడును కావున టిడిపి అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, సకాలంలో హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరారు.అలాగే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి , నిన్న ఢిల్లీలో చంద్రబాబు పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం, బాధాకరం, రేవంత్ రెడ్డి టిడిపి కార్యకర్తల బలంతోనే గద్దెనెక్కారు అది మీకు తెలుసు దానికి కారణం చంద్రబాబుపై కేటీఆర్ నోటి దురుసు మాటలే మీరు ఇలానే మాట్లాడితే మీకు అలాంటి గతే పడుతుందని హెచ్చరించారు. వీరితోపాటు చుండూరు రాజరాజేశ్వరి, పెనుగొండ ఉపేందర్, చింతనిప్పు నాగేశ్వరరావు, కర్నాటి సీతారాములు, చల్లగుండ్ల రమేష్ తాళ్లూరు నారాయణ, పరిటాల నాగార్జున తదితరులు ఉన్నారు.



# కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అదనపు తూకాన్ని అరికట్టాలి

## - రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఏప్రిల్ 18**

కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అదనపు తూకాన్ని అరికట్టాలని,ధాన్యం కొనుగోళ్లను వెంటనే వేగవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుబండ శ్రీశైలం అన్నారు.శనివారం నల్గొండ జిల్లా చండూరు మండల పరిధిలోని కస్తాల గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 20రోజులుగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కాంటాల కోసం రైతులు ఎదురు చూస్తున్నారని,240కి పైగా ధాన్యం రాశులు పోసుకున్నారని కొంతవరకే ధాన్యాన్ని కొనుగోలు చేశారని మిగతా ధాన్యం కొనుగోలును కూడా వేగవంతం చేయాలని ఆయన అన్నారు.కాంటా వేసిన ధాన్యం బస్తాలను మిల్లర్లకు కేటాయించగా మిల్లర్ల యజమాన్యాలు గుండు గుత్తగా లారీల పేరుతో మూడు క్వింటాల నుండి 15 కింటాల వరకు ధాన్యాన్ని కోత విధిస్తున్నారని దీనివల్ల రైతులు మోసపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గోనె సంచులు పాత బస్తాలు ఉండడం వలన పోక్కలు రందాలు ఉండడం వలన రైతుల ధాన్యం ఎక్కువ పోతుందని ఆయన అన్నారు. రైతుల ధాన్యం కాంటా వేసినప్పుడు బస్తా బస్తాకు తూకం వేయాలని అదనపు తూకాని అరికట్టాలని అన్నారు.ప్రతి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అధికారులు పర్యవేక్షించడం వలన అవకతవకలను అరికట్టడానికి వీలుగా ఉంటుందని ఆయన అన్నారు.అధికారులు కొనుగోళ్లను ఆలస్యం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు.రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే, తాలు-తేమ పేరుతో కొనుగోలు చేయకుండా నిరాకరించడం అన్యాయమన్నారు.మిల్లర్లు, అధికారులు కుమ్మక్కై రైతులపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు.రైతుల నుంచి ధాన్యాన్ని ఎలాంటి అడ్డంకులు లేకుండా



ప్రభుత్వ మద్దతు ధరకు వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసి నిర్వాహకులు రైతుల నుండి అందిన కాడికి దోచుకోవడం దారణం అన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చిన రైతులకు ఏలాంటి షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు మౌలిక వసతులు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం మండల కమిటీ సభ్యులు చిట్టి మల్ల లింగయ్య,రైతు సంఘం మండల కార్యదర్శి ఈరటి వెంకటయ్య,గౌసియా బేగం, నరసింహ,రైతులు శ్రీనివాస్ రెడ్డి,వెంకట్ రెడ్డి, సైదమ్మ, పద్మారెడ్డి,అరుణ,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సౌకర్యాలు "భేష్"

## - ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య

**మెట్ పల్లి నేషనలిస్ట్ వాయిస్**

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంచి నీరు, విద్యుచ్ఛక్తి, విశాలమైన తరగతి గదులు, గ్రంథాలయం, అర్హత గల విద్యార్థులకు ఉపకార వేతనాల మంజూరు, అనుభవజ్ఞులైన ఉపన్యాసకులు వంటి అన్ని సౌకర్యాలు ఉన్నాయని,అందువల్ల మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వెంటనే చేరాలని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య విద్యార్థులకు పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని రాఘవపేట, సిర్ పూర్ గ్రామాలలో "దోస్త్" అడ్మిషన్ల కోసం విస్తృతంగా ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటర్మీడియట్,వొకేషనల్,ఓపెన్ ఇంటర్ లలో ఉత్తీర్ణులైన విద్యార్థులు నేరుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రావాలని,వారికి ఆన్లైన్ లో కళాశాలలోనే రిజిస్ట్రేషన్ లు చేస్తామని విద్యార్థులకు సూచించారు. మొదటి దశలో రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులకు 200 రూపాయల ఛార్జీని వసూలు చేస్తామని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని,అందువల్ల విద్యార్థులు అధిక సంఖ్యలో రిజిస్ట్రేషన్ లు చేసుకోవటానికి అధిక సంఖ్యలో తరలి రావాలని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య పిలుపునిచ్చారు.అనంతరం రాఘవపేట సర్పంచ్ తోట శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే చేర్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ విద్యా సంస్థలలోనే విద్యా ప్రమాణాలు మెరుగ్గా ఉంటాయని,అందువల్ల విద్యార్థులను ప్రభుత్వ విద్యా సంస్థలలో చేర్పిస్తామని సర్పంచ్ శ్రీనివాస్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు అంజయ్య, సత్యశోధన్ లతో పాటు ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి మోహన్ నాయక్ , గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, పూర్వ విద్యార్థులు విజయ్, నరేందర్,శేఖర్,రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఏళ్ల తరబడి నిర్మాణ దశలో ఉన్న రుక్కితండ గ్రామపంచాయతీ భవనం

## పంచాయతీరాజ్ ఏఈ, కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

## సర్పంచ్ రమాదేవి, మల్లి బాబు యాదవ్

## నిర్మాణ కార్యక్రమం చేపట్టాలని

## ఎండిఓ కార్యాలయం వద్ద గ్రామ ప్రజల ఆందోళన

**ఖమ్మం నేషనలిస్ట్ వాయిస్ఏప్రిల్ 18**



పంచాయతీరాజ్ శాఖ అధికారులు కాంట్రాక్టర్ తో కుమ్మక్కై కామేపల్లి మండలం రుక్కి తండా గ్రామపంచాయతీ భవన నిర్మాణం బేస్ మెంట్ స్థాయిలో ఉన్నప్పటికీ బిల్లులు మంజూరు చేయడం జరిగిందని, గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని, నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్ పై అధికారులపై చర్యలు తీసుకోవాలని రుక్కి తండ గ్రామ ప్రజలు శనివారం నాడు కామేపల్లిఎండిఓ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. ఎండిఓ వెంటనే స్పందించి కామేపల్లి మాజీ జెడ్పిటిసి మల్లి బాబు యాదవ్ సర్పంచ్ రమాదేవి, మండల అధికారుల సమక్షంలో నాటి పంచాయతీరాజ్ ఏఈ కి ఫోన్ చేసి గ్రామపంచాయతీ కార్యాలయం యొక్క పూర్తి వివరాలను, బిల్లుల మంజూరికి సంబంధించిన పత్రాలు గురించి అడగగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడని సమాచారం. ఈ విషయంలో అధికారులు వెంటనే జోక్యం చేసుకొని ఏళ్ల తరబడి బేస్ మెంట్ లెవల్ లో ఉన్న భవనాన్ని వెంటనే నిర్మాణం చేయాలని రుక్కి తండా సర్పంచ్ గుగులోతు రమాదేవి, మల్లి బాబు యాదవ్ అధికారులను కోరారు. గ్రామపంచాయతీ భవనం లేక స్థానిక పాఠశాల భవనంలో సమావేశాలు చేసుకోవడం జరుగుతుందని, నిర్మాణం చేద్దామనుకుంటే స్థలదాత అడ్డం తిరుగుతూ, నాకు ఆరోజు భూమి పరిహారం కింద ఇస్తానని చెప్పి, ఏమి ఇవ్వలేదని, ఎలాంటి అగ్రిమెంటు. చేయించుకోలేదని, ఆ స్థలంలో నేను ఇల్లు కట్టుకుంటానని చెబుతున్నాడని, స్థలదాత అగ్రిమెంట్ లేకుండా గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా, పంచాయతీ భవన నిర్మాణం ఎలా చేపట్టారని, బిల్లులు ఎలా మంజూరు చేశారని రుక్కితండా గ్రామ ప్రజలు





ఎండిఓ ను నిలదీయడం జరిగింది. గత ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి ప్రత్యేకంగా గ్రామపంచాయతీ భవన నిర్మాణముల కొరకు 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది. కానీ అధికారులు కాంట్రాక్టర్ కుమ్మక్కై పనులు నిర్లక్ష్యం చేశారని ఉన్నతాధికారులు వీటిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పర్మిశెట్టి సాంబయ్య, గుగులోత్ కిషన్ కురసం రామ్మూర్తి, బానోత్ అశోక్ జాటోత్ సాయికుమార్, ఉబ్బని బాబు బానోతు దాన్యా నాయక్, లాకావత్ రాములు, కురసం రవి, ముత్తబోయిన సత్యనారాయణ చిన్నబోయిన కృష్ణ, చిన్నబోయిన కుమార్, ఎజ్జు సతీష్, బొమ్మగాని సుఖేందర్, కోట రాజా గుంట్ల వెంకటేష్, కొంకట్ల భద్రయ్య, గుగులోత్ రవి మేకల మల్లికార్జునరావు లాకావత్ నెహ్రూ, లాకావత్ నరేష్ బానోత్ దేవ్ సింగ్, మాలోత్ వీరన్న మరియు తదితరులు పాల్గొన్నారు

# రోడ్ సేఫ్టీ పోటీల విజేతలకు జిల్లా కలెక్టర్ ప్రశంసలు

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18**

సర్టిఫికెట్లు అందించి అభినందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జాతీయ రహదారి భద్రతా (రోడ్ సేఫ్టీ) మాసోత్సవాల సందర్భంగా భాగంగా వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. జాతీయ రహదారి భద్రతా (రోడ్ సేఫ్టీ) మాసోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ, రవాణా శాఖ ఆద్వర్యంలో ఈ ఏడాది జనవరి 1 వ తేదీ నుంచి 31 వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు చేయించారు. అలాగే జిల్లాలోని పలు విద్యాసంస్థల విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా చర్యలపై వ్యాస రచన, క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించగా, పలువురు విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా చర్యలపై కుటుంబ సభ్యులకు, సమీప ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, వివిధ పాఠశాలల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా బిల్లును అడ్డుకుంటే సహించేది లేదు.

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18**

సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం.చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చారిత్రాత్మక బిల్లును వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా శ్రేణులు సిరిసిల్లలో గర్జించాయి. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించి, అనంతరం కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, దశాబ్దాల కాలంగా పెండింగ్లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆమోదింపజేసి మహిళా సాధికారతకు బాటలు వేసిందని కొనియాడారు.అయితే, రాజకీయ స్వార్థంతో ప్రతిపక్షాల కూటమి ఈ బిల్లుపై విషం చిమ్మడం వారి మహిళా వ్యతిరేక ధోరణికి నిదర్శనమని మండిపడ్డారు. దేశాభివృద్ధిలో సగభాగంగా ఉన్న మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలనే సంకల్పంతో కేంద్రం అడుగులు వేస్తుంటే, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ప్రతిపక్షాలు మహిళా బిల్లును వ్యతిరేకించాయి మహిళా మణుల అగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించక తప్పదుపల్లం అన్నపూర్ణ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వేముల వైశాలి సిరిసిల్ల టౌన్ అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు గుర్రం అనసూయ చింతాల్టన సర్పంచ్ తెగల జయశ్రీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.



# మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులకు జరిమానా మరియు జైలు శిక్ష

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18**



మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదని సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ చీ. శ్రీనివాస్ హెచ్చరించారు. సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 8 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడగా వారిని ఈరోజు కోర్టులో ప్రవేశపెట్టగా మొత్తం 46,000/- జరిమానా విదిస్తూ అందులో 6 గురికి జరిమానా మరియు జైలు శిక్ష విదించినారని మరియు ఇద్దరికీ 10,000/- రూపాయల చొప్పున జరిమానాలు విధిస్తూ న్యాయమూర్తి ప్రవీణ్ కుమార్ తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ చీ. శ్రీనివాస్ తెలిపారు. కావున వాహన దారులు మద్యం తాగి వానాలను నడపరాదని, తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలని హెచ్చరించినారు.

# వారాంతపు సంత అభివృద్ధి పనులు ప్రారంభం

**నెక్కొండ 18 ఏప్రిల్ నేషనలిస్ట్ వాయిస్**

నెక్కొండ మండల కేంద్రంలో జరిగే వారాంతపు సంత లో జంగిల్ కటింగ్, అంతర్గత రోడ్లు మరియు గ్రౌండ్ లెవెలింగ్ పనులను సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా సంవత్సరాల నుంచి సమస్యల వలయంలో చిక్కుకున్న సంతను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం తో పాటు మౌలిక వసతుల కల్పన కు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లావుడియా తిరుమల్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరు సాయికృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొనిజేటి బిక్షపతి, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చల్లా రగోతంరెడ్డి, ఉప సర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్, గ్రామ కార్యదర్శి దయ్యాల సదానందం, వార్డు సభ్యులు మహమ్మద్ అమీర్, యాట శ్రావని వినీత్, భూక్య రవి, చల్ల విష్ణు, దేవన బోయిన విజేందర్, కందిక ఉమా వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ బోమ్మర బోయిన రమేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు పోరండ్ల శ్రీనివాస్, నాదెండ్ల ప్రసాద్, పాష తదితరులు పాల్గొన్నారు.



# బడి పిలుపు- వికసిత ఆంధ్రకు మలుపు

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**

విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి విద్యార్థుల సంఖ్య పెంచే కార్యక్రమంలో భాగంగా డీఈవో చంద్రకళ ఆదేశానుసారం , ఎంఈఓ పివిడిఎల్ నరసింహారావు ఆదేశాల మేరకు శనివారం నాడు మండలంలోని అన్ని గ్రామాల పాఠశాలల్లో బడి పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ అధ్యాపక బృందాలు విద్యార్థులతో బడి పిలుస్తుంది అనే ఫ్లెక్సీలతో, ప్లే కార్డులతో, ప్రైవేటు పాఠశాల లు వద్దు- ప్రభుత్వ పాఠశాలలు ముద్దు , బడి పిలుపు- వికసిత ఆంధ్రకు మలుపు అనే నినాదాలతో గ్రామ వీధుల్లో ర్యాలీ లు నిర్వహించారు. అధ్యాపక బృందాలు సీఆర్పీలు విద్యార్థులతో కలిసి గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులను కలుసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉండే సౌకర్యాలు, నాణ్యమైన విద్య, విద్యాభివృద్ధికి కావలసిన మౌలిక సదుపాయాలను గురించి విశదీకరించారు.

# చండూరులో లో-ఓల్టేజ్ విద్యుత్ సమస్యకు పరిష్కారం

## కరెంట్ సమస్య తీర్చేందుకు ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు

**నేషనలిస్ట్ వాయిస్-చండూరు మండలం ఏప్రిల్ 18**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ పరిధిలోని సర్దార్ కాలనీలో విద్యుత్ లో వోల్టేజి సమస్యకు నూతనంగా అదనపు 100 కె .వి. ఏ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు మునుగోడు విద్యుత్ శాఖ ఏ.డి.ఈ.అశోక్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా చండూరు విద్యుత్ ఏ.ఈ సాయి గణేష్ మాట్లాడుతూ ఓవర్ లోడ్ కారణంగా తరచూ లైన్లు,జంపర్లు కాలిపోవడం జరిగేదని ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని కాలనీకి ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎక్కడైనా విద్యుత్ సమస్య ,లో ఓల్టేజ్ సమస్య తలెత్తితే తక్షణమే అధికారులతో సమన్వయం చేసుకొని పరిష్కరిస్తున్నామని ఆయన అన్నారు.ఇట్టి సమస్యను పరిష్కరించినందుకు సర్దార్ కాలనీవాసులు విద్యుత్ అధికారులను అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో చండూరు టౌన్ లైన్ మాన్ షరీఫ్ పాష, లైన్ ఇన్ స్పెక్టర్ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక తో ప్రశాంతం మైన జీవనం ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

**నేషనలిస్ట్ వాయిస్జిల్లా ప్రతినిధి నిర్మల్:**

ఆధ్యాత్మిక భావాలతో ప్రశాంతమైన జీవనం గడప వచ్చని ఎమ్మెల్యే ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. శనివారం భైంసా లోని మున్నూరు కాపు సంఘ భవనం మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి ఆధ్వర్యంలో నిర్వహించబడిన హనుమాన్ దీక్ష పీఠాధిపతులు శ్రీ శ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ గారి ఆధ్వర్యంలో అర్ధమండల హనుమాన్ స్వాముల మాలధారణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు.. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. భక్తి భావం తో ప్రతి ఒక్కరు ముందుకు సాగుతు హిందూ ధర్మ పరిరక్షణకు పాటు పడాలన్నారు. హనుమాన్ దీక్ష ప్రాముఖ్యత ను స్వామీజీ వివరించారు.కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో హనుమాన్ మాలదారులు పాల్గొనడం రామ, హనుమాన్ నామ స్మరణ తో పరిసర ప్రాంతం మారు మ్రోగింది .



# తెలంగాణను అవమానించే వ్యాఖ్యలు చేసిన తేజస్వి సూర్య క్షమాపణ చెప్పాలి

## - మహిళా బిల్లు అమలులో కేంద్రం అలసత్వం మోదీపై సుగుణక్క ఘాటు విమర్శలు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 18 ఏప్రిల్( నేషనలిస్ట్ వాయిస్)**

తెలంగాణతల్లిమనోభావాలను దెబ్బతీసేలా అమరుల త్యాగాలను అవమానించేలా బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తేజస్వి సూర్య వ్యాఖ్యలకు నిరసనగా ఆసిఫాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన చిత్రపటంతో ఉన్న ఫ్లెక్సీని దగ్ధం చేశారు. అనంతరం డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సుగుణక్క మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అవహేళన చేస్తూ మాట్లాడితే సహించబోమని, ఇటువంటి వ్యాఖ్యలు పునరావృతమైతే తీవ్రంగా ప్రతిఘటిస్తామని ఆమె హెచ్చరించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా తేజస్వి సూర్య వ్యాఖ్యానిస్తుండగా, బీజేపీకి చెందిన తెలంగాణ ఎంపీలు, కేంద్ర మంత్రులు మౌనం వహించడం దురదృష్టకరమని విమర్శించారు.ధనబలం, అధికార బలంతో లోక్‌సభకు చేరిన కొందరు బీజేపీ ఎంపీలకు కనీస అవగాహన లేదని, అలాంటి వారికి వారి పార్టీ అయినా బాధ్యత నేర్పాలని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్–పాక్ విభజనతో పోల్చడం అత్యంత దుర్మార్గమైన వ్యాఖ్యగా అభివర్ణించారు.ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తేజస్వి సూర్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రధాని నరేంద్ర మోదీ విభజనపై విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసిన సందర్భాలు ఉన్నాయని, అదే భావజాల ప్రభావమే ఇప్పుడు తేజస్వి సూర్య మాటల్లో ప్రతిబింబిస్తోందని విమర్శించారు.తెలంగాణ బీజేపీ ఎంపీలకు పౌరుషముంటే ఈ వ్యాఖ్యలను బహిరంగంగా ఖండించాలని ఆమె సవాల్ విసిరారు.

**- మహిళ బిల్లుపై మాట్లాడిన సుగుణక్క**

అలాగే మహిళా బిల్లుపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సుగుణక్క విమర్శించారు. దేశ సంపదను ఆదాని, అంబానీ వంటి కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతున్న విషయం ప్రధాని మోదీకి బాగా తెలుసని, ఆయనకు తల్లి, భార్య ఉన్న వారిని చూసుకునే సంస్కారం కూడా లేదని విమర్శిస్తూ, అలాంటి నాయకత్వానికి మహిళల సాధికారత అంటే ఏమిటో తెలియదని మండిపడ్డారు. మహిళలకు తగిన ప్రాతినిధ్యం కల్పించే విషయంలో కేంద్రం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని, డి లిమిటేషన్ తో సంబంధం లేకుండా మహిళా బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ మహిళల హక్కుల కోసం పోరాడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో







ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, డిసిసి కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుండ్రపల్లి గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమం

**నేషనలిస్ట్ వాయిస్-చండూరు మండలం ఏప్రిల్ 18**

నల్గొండ జిల్లా చండూరు మండలం గుండ్రపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తయారు చేసే ప్రదర్శించడం జరిగింది. గర్భిణీ స్త్రీలు,బాలింతలకు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి వివరించడం జరిగింది.ఆకుకూరలు,కూరగాయలు, పండ్ల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు.పిల్లలను జంక్ ఫుడ్ దూరంగా ఉంచాలి ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ ఉజ్జిని ఉష, ఉపసర్పంచ్ టేకుల వినోద్ రెడ్డి,అంగన్వాడీ టీచర్స్ పి. శిరీష,ఎం.పుష్పవేణి,వార్డు మెంబర్స్ ఎం ఎల్ హెచ్ పి స్వాతి,ఆశ వర్కర్స్,గర్భిణీ స్త్రీలు తల్లులు పాల్గొన్నారు.






# అంగన్వాడి కేంద్రం పోషణ అభియాన్ కార్యక్రమం

**నేషనలిస్ట్ వాయిస్-చండూరు మండలం ఏప్రిల్ 18**

నల్గొండ జిల్లా చండూరు మండలం ఉడతలపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ కావలి శివాని సురేష్ పాల్గొన్నారు. గర్భిణీలకు , బాలింతలకు,పిల్లలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు.మన నిత్యజీవితంలో లభించే తక్కువ ఖర్చుతో కూడిన ఆహార పదార్థాలనుఎక్కువ పోషకాలను ఎలా పొందవచ్చో వివరించారు.ముఖ్యంగా చిరుధాన్యాలు, ఆకుకూరలు,పండ్ల ప్రాముఖ్యతను వివరించారు ఈ కార్యక్రమంలో అంగనివాడి టీచరు కె.శారద పి.శైలజి ఏఎన్ఎంకె.లక్ష్మి,స్వాతి ఆశావర్కర్ లలిత, తల్లలు పాల్గోన్నారు.



# యువజన కాంగ్రెస్ మహా ధర్నాకు ఖమ్మం నుంచి భారీగా బయలుదేరి వెళ్లిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలు

## మహా ధర్నా విజయవంతం పై యువజన కాంగ్రెస్ శ్రేణులకు కృతజ్ఞతలు తెలియజేసిన ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ఏప్రిల్ 18**

యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయభాను చిబ్ మరియు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్. ముఖ్య అతిథులుగా ఈరోజు ఉదయం హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ధర్నా చౌక్ లో వేలాదిమంది యువజన కాంగ్రెస్ కార్యకర్తలతో కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన ఇండో అమెరికన్ డీల్ కు వ్యతిరేకంగా జరిగిన మహా ధర్నా కార్యక్రమానికి ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ ఆధ్వర్యంలో జిల్లా నుండి వందలాది మంది కార్యకర్తలు హైదరాబాద్ బయలుదేరి మహాధర్న కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు అధిక సంఖ్యలో మహాధర్నాలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు ధన్యవాదములు తెలియజేశారు.జిల్లా యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బెజ్జం బాలగంగాధర్,జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బెల్లం సాయితేజ చౌదరి ,జిల్లా కార్యదర్శి బిచ్చల అన్వేష్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ఉదయ్ కిరణ్,అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ జగం రాజేష్ ,అంబటి ఈశ్వర్ ,చల్లగుండ్లసాయితేజ,మండల అధ్యక్షులు రెడ్డిబోయిన ముత్తరావు, రాకేష్, తనికెళ్ళ ఉప సర్పంచ్ చల్లా నరసింహారావు ,యువజన కాంగ్రెస్ నాయకులు చామకూరి ,బెజ్జం నవీన్ ,యడ్లపల్లి తరుణ్ ,వెంకటేష్, బిచ్చల వినోద్,రాము,యడపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.



# పుల్లెంల గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

**నేషనలిస్ట్ వాయిస్-చండూరు మండలం ఏప్రిల్ 18**

నల్గొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గ్రామ ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించాలని తాను పుట్టిన గ్రామానికి సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వచ్చిన దాత (అడ్వకేట్) వడ్డగాని రవికుమార్ తన సొంత నిధులతో నూతన గ్రామ పంచాయతీ భవనం వద్ద వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి శనివారం ప్రారంభించారు. సురక్షిత త్రాగునీటిని అందించాలని గ్రామస్థులు దాత రవికుమార్ ని సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో దాత కుమారులు హేమ్ చందర్,దుర్గ ప్రసాద్,సర్పంచ్ ముక్కముల వెంకన్న,ఉప సర్పంచ్ చెడుబుద్ధి ఉషయ్య, మాజీ ఎంపీటీసీలు సీత యాదయ్య,వడ్డగాని రాఘవేందర్ గ్రామ పెద్దలు మందడి శంకర్ రెడ్డి,గోపిడి వెంకట్ రెడ్డి,వడ్డగాని చంద్రశేఖర్ గౌడ్,లగ్గోని దశరథ,భూతరాజు బాలరాజు,పాలకూరి రాములు,ఇరిగి బుచ్చయ్య, ముక్కముల నర్సింహ్మా,కొల్లోజు మధనచారి,నడికూడ వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.



# మాంటిస్సోరి ఉన్నత పాఠశాలలో ఘనంగా ఆహార ఉత్సవం (ఫుడ్ ఫెస్టివల్)

**నెక్కొండ 18 ఏప్రిల్ నేషనలిస్ట్ వాయిస్**

నెక్కొండ మండల కేంద్రంలోని మాంటిస్సోరి ఉన్నత పాఠశాలలో శనివారం ఆహార ఉత్సవం (ఫుడ్ ఫెస్టివల్) పాఠశాల ప్రిన్సిపాల్ కొత్త మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నర్సరీ నుంచి 6 వ తరగతి వరకు విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, పాఠశాల ఆవరణములో వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించారు. చిన్నారులు తమ ఇంటి వద్ద నుండి తెచ్చిన వంటకాలను పరస్పరం పంచుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో పంచుకునే భావన, మంచి అలవాట్లు మరియు ఆరోగ్యకరమైన ఆహారం ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. ఇటువంటి కార్యక్రమాల వలన విద్యార్థులలో సమగ్ర అభివృద్ధి ఎంతో దోహదపడతాయని తెలిపారు. అదేవిధంగా విద్యార్థుల్లో సామాజిక విలువలు, సహకార భావం పెంపొందుతాయని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ తాటిపర్తి అంజన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పరిశుభ్రతపై దిశా నిర్దేశం చేశారు. ఆహారం తయారు చేసే ముందు, తినే ముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని, శుభ్రమైన పాత్రలు ఉపయోగించాలని, ఆహారాన్ని కప్పి ఉంచాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తను చెత్త బుట్టలో వేయాలని సూచించారు. అనంతరం ఈ సందర్భంగా ట్రెజరర్ డాక్టర్ ఆర్ ఆనందరావు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే పుష్టికరమైన ఆహారం తీసుకోవాలని, పిల్లల ఎదుగుదలకు తల్లిదండ్రులు పుష్టికరమైన ఆహారాన్ని అందించాలని, ఇటువంటి కార్యక్రమాల వలన సాంస్కృతిక వారసత్వము ముందు తరాల వారికి అందించబడుతుందని, విద్యార్థులలో పంచుకునే గుణం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.






## అసిఫాబాద్‌లో అంబలి పంపిణీ కార్యక్రమం శ్రీ ప్రారంభించిన ఆత్రం సుగుణక్క

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి18 ఏప్రిల్ ( నేషనలిస్ట్ వాయిస్)**

ఆసిఫాబాద్ పట్టణంలో యు బి వై ఫౌండేషన్ చైర్మన్, డీసీసీ ఉపాధ్యక్షుడు తారిక్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ముఖ్య అతిథిగా హాజరై, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూడ జిల్లా కేంద్రం కావడంతో వివిధ మండలాల నుండి పనుల నిమిత్తం వచ్చే గ్రామీణ ప్రజలకు ఈ అంబలి పంపిణీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఎండాకాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో అంబలి వంటి పానీయం శరీరానికి చల్లదనాన్ని అందించి ఆరోగ్యాన్ని కాపాడుతుందని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను పెంపొందిస్తాయని, అవసరమైన చోట ప్రజలకు అండగా నిలబడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె అన్నారు. యు బి వై ఫౌండేషన్ చేస్తున్న ఈ సేవా కార్యక్రమాన్ని సుగుణక్క అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, యు బి వై ఫౌండేషన్ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.








# ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలను పెంచాలి

**నెక్కొండ 28 ఏప్రిల్ నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా మండలంలోని నాగారం ఉన్నత పాఠశాలలలో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నారు. ఉపాధ్యాయులు చేపట్టిన బడిబాట ప్రచార కార్యక్రమానికి నాగారం గ్రామ సర్పంచ్ నాంపల్లి విజయ శ్రీనివాస్ హాజరయ్యారు. వారితో పాటు గ్రామ పెద్దలు, ఎంపిసి చైర్మన్లు, ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# ఇసుమంతైనా జాలీలేదే

- కాసులకు కక్కుర్తిపడి మూగజీవాలతో చెలగాటమాడుతున్న ఇసుక మాఫియా
- అక్రమంగా ఎద్దుల బండ్లతో ఇసుక రవాణా
జోరుగా జారుకుంటున్న ఇసుక

**పెబ్బేరు ఏప్రిల్18 నేషనలిస్ట్ వాయిస్**

కృష్ణానది నుంచి అక్రమ ఇసుక రవాణా ఆగడం లేదు. ఏకంగా తమ ఎద్దుల బండ్లను పెబ్బేరు మండలంలోని రంగాపురం పుష్కర ఘాట్ వద్ద ఉన్న కృష్ణానది తీరాన నీరు ఉన్న ప్రాంతానికి తీసుకెళ్లి ఇసుకను తోడుతున్నారు. కాసులకు కక్కుర్తిపడి మూగజీవాలను నది మధ్యలో ఉంచి ఇసుక బండిలో నింపుతున్నారు. బీచుపల్లి, కొండపేట, యాక్తాపూర్, తిమ్మాపురం, ఎర్రవల్లి ప్రాంతాల నుంచి ఇసుకను ఇలా తీసుకొచ్చి వివిధ గ్రామాల్లో బండి ఇక రూ.2,000 నుంచి రూ.3,000 వరకు విక్రయిస్తున్నారు. ఇసుక నుంచి తైలం తీయొచ్చో లేదో గానీ పైసలు మాత్రం మస్తు పిండొచ్చని రుజువు చేస్తున్నాయి ఎద్దుల బండ్ల మాఫియా ముఠాలు. పెబ్బేరు మండలం రంగాపురం పుష్కరఘాట్ దగ్గర హద్దు అదుపు లేకుండా నడిపే ఎద్దుల బండ్లను చూస్తే మాత్రం ఎవరికైనా ఔరా మూగ జీవాలపై ఇంతటి దారుణమా అనిపించక మానదు....జోరుగా జారుకుంటున్న ఇసుక..రాత్రింబవళ్ళు తేడా లేకుండా యథేచ్ఛగా తవ్వకాలు ఎద్దుల బండ్ల నిర్వాహకులతో స్థానిక ప్రజా ప్రతినిధులు కుమ్మక్కై.. అక్రమంగా సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది అధికారులు కూడా సహకరిస్తున్నారని స్థానికులు భావిస్తున్నారు. సగటున రోజుకి 100 నుంచి 200 బండ్లతో ఇసుక సరఫరా అవుతున్నట్టు అంచనా. ఇలాగే కొనసాగితే రానున్న వేసవి కాలంలో భూగర్భజలాలు అడుగంటుతాయని అధికారులు చెపుతున్నారు. నీటి ఎద్దడి ఏర్పడక తప్పదని హెచ్చరిస్తున్నారు.నీటి సమస్య తలెత్తకుండా..నదుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# ఎక్సైజ్ శాఖలో గోస్ట్ డ్యూటీలు కూర్చోకుండానే సంతకాలు

- స్టేషన్‌కు రాని ఎస్‌హెచ్‌ఓలు రిజిస్టర్‌లో మాత్రం 31 రోజులు హాజరు
- సమాచారం హక్కు చట్టం మీద అవగాహన లేని అధికారులు
- సీసీ కెమెరాలు లేవని సాకులుడ ఖమ్మంలోనే కూర్చుని పాలన

**(నేషనలిస్ట్ వాయిస్) ఏప్రిల్ 18, పినపాక**



మణుగూరు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖలో సంచలన అవినీతి ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. విధులకు హాజరుకాకుండానే రిజిస్టర్‌లలో సంతకాలు చేస్తూ "గోస్ట్ డ్యూటీలు" నిర్వహిస్తున్నారని మణుగూరు గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి తీవ్రంగా ఆరోపించారు. శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన, కొత్తగూడెం, ఇల్లందు, అశ్వరావుపేట, పాల్వంచ, భద్రాచలం, మణుగూరు, పరిధిలోని ఎక్సైజ్ స్టేషన్లలో పనిచేస్తున్న ఎస్‌హెచ్‌ఓలు నెలలో ఒకసారి మాత్రమే కనిపించి, మిగతా రోజులు కనిపించకుండానే రిజిస్టర్‌లలో సంతకాలు పెడుతున్నారని ధ్వజమెత్తారు. స్టేషన్‌కు వెళ్లిన ప్రజలకు రైడ్‌లో ఉన్నాం అంటూ తప్పించుకునే అధికారులు, వాస్తవానికి ఖమ్మంలోనే ఉంటూ విధులను నిర్లక్ష్యం చేస్తున్నారని కర్నే రవి మండిపడ్డారు. ఆర్టీఐ చట్టం2005 కింద సమాచారం కోరితే, స్టేషన్లలో సీసీ కెమెరాలు పనిచేయడం లేదని, కొన్ని చోట్ల అసలు సీసీలు లేవని చెప్పడం మరింత అనుమానాలకు దారి తీస్తోందని ఆయన పేర్కొన్నారు. అయితే, అదే సమయంలో రిజిస్టర్‌లలో మాత్రం నెలలో అన్ని రోజులు హాజరైనట్లు సంతకాలు ఉండటం అవినీతికి నిదర్శనమని విమర్శించారు. స్టేషన్‌లో కనిపించని అధికారులు రికార్డుల్లో మాత్రం పూర్తి హాజరు అంటూ కర్నే రవి తీవ్రంగా స్పందించారు. విధులు నిర్వహించే పరిధిలో ఉండాల్సిన ఎస్‌హెచ్‌ఓలు, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్, ఖమ్మం జిల్లా కమిషనర్ తక్షణమే స్పందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖకు ఫిర్యాదు చేయడంతో పాటు హైకోర్టులో పిల్ దాఖలు చేసి ఈ అవినీతి బహిర్గతం చేస్తానని కర్నే రవి హెచ్చరించారు.

## రాష్ట్రస్థాయి రెండవ ర్యాంకు. ఉమ్మడి జిల్లా మొదటి ర్యాంకు సాధించిన జాగృతి విద్యార్థులను ఘనంగా సన్మానించిన బిజెపి నాయకులు

- అయ్యగారి ప్రభాకర్ రెడ్డి బిజెపి రాష్ట్ర నాయకులు!!

**నేషనలిస్ట్ వాయిస్‌వనపర్తి జిల్లా ప్రతినిధి**

ఐపిఈ 2026 ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం ఫలితాలలో పట్టణంలోని జాగృతి కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో బైపీసీలు.. ఉజ్మా హజార 438/440 మార్కులతో రెండవ ర్యాంక్ అదే విధంగా బైపిసి లో హెచ్ అనూష 994/1000 మార్కులు ఉమ్మడి జిల్లా మొదటి ర్యాంకును సాధించారు మరొకసారి వనపర్తి లో ప్రతిభ కనబరిచిన ఈ విషయాన్ని తెలుసుకున్న బిజెపి జిల్లా రాష్ట్ర నాయకులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి జాగృతి కళాశాలకు వచ్చి స్టేట్ ర్యాంకులను సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా అయ్యగారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి మార్కులతో స్టేట్ ర్యాంకులను మరియు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా మొదటి ర్యాంకును సాధిస్తూ ఉమ్మడి జిల్లాలో అద్భుతమైన ఫలితాలను సాధిస్తున్న జాగృతి కళాశాల విద్యార్థులను అభినందించారు అదేవిధంగా జి మెయిన్స్ 2026 సీజన్ వన్ ఫలితాలలో సిహెచ్ అర్జున్ 91.69 పర్సంటేజ్ జిల్లాలో అగ్రగామిగా నిలవడం జరిగినది అని కొనియాడారు జిల్లాలో ఇంటర్ విద్యలో ఐపీఈ మార్కులతో పాటు జె ఈ నీట్ ఈఏ పి సెట్ లలో కూడా కార్పొరేట్ కళాశాలలకు దీటుగా జాగృతి కళాశాల నిలవడం ఎంతో సంతోషంగా ఉంది అని జాగృతి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంబటి వినోద్ కుమార్.. యాజమాన్యం సభ్యులు భాస్కరు శ్యామ్ కుమార్.. సత్యనారాయణ ప్రత్యేకంగా అభినందించారు రాష్ట్రస్థాయి ర్యాంకులుసాధించిన విద్యార్థులకు గోపినాథ్ ఆచారి వెండి పెన్నులు తెలంగాణ చరిత్ర పోటీ పరీక్షల పుస్తకాలు బహుకరించారు ఈ కార్యక్రమంలో లోకనాథ్ రెడ్డి రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి నక్క మహేష్ యాదవ్ 30 వ వార్డు బిజెపి అభ్యర్థి కొమ్మ శ్రీను పవన్ పెద్దిరాజు శివ తదితరులు పాల్గొన్నారు







# పీర్జాదిగూడ చెరువులలో దోమల మందు పిచికారీ

ముస్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసిన తుంగతుర్తి రవి

**నేషనలిస్ట్ వాయిస్‌మేడిపల్లి ఏప్రిల్ 18**



మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, పీర్జాదిగూడ డివిజన్ చెరువులలో శనివారం నాడు మున్సిపల్ అధికారులు డ్రోన్ సహాయంతో దోమల మందు పిచికారీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఇటీవల దోమలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో దోమల మందు పిచికారీ చర్య కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా, చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించేందుకు టెండర్ ప్రక్రియ పూర్తయ్యిందని, అతి త్వరగా పూర్తిస్థాయిలో శుభ్రపరిచే చర్య తీసుకుంటామని ఎంఎంసి అధికారులు వెల్లడించారు. దోమల నివారణ కోసం చేపట్టిన ఈ చర్యలను అభినందిస్తూ, ఎం ఎం సి బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏ .శైలజ గారికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పీర్జాదిగూడ, మేడిపల్లి, పర్వతపూర్ ఏరియాలో దోమల నివారణకు శాశ్వత పరిష్కారం చూపించాలని మున్సిపల్ అధికారులకు మనవి చేశారు. ఈ కార్యక్రమంలో డీ ఈ జాహ్నవి, ఏ ఈ ఈ మహేష్, ఎంటమాలజిస్ట్ రాంబాబు, ఎస్‌ఎఫ్‌ఏ నరేష్ తదితర ఎం ఎం సి సిబ్బంది పాల్గొన్నారు.

# బావిలో పడ్డ కోడి పుంజు ని కాపాడబోయి వ్యక్తి మృతి

**జన్నారం 18 ఏప్రిల్ (నేషనలిస్ట్ వాయిస్)**

మంచిర్యాల జిల్లా జన్నారం మండల పరిధిలోని కవ్వాల్ గ్రామానికి చెందిన కండ్లే పోచన్న( 51) అనే వ్యక్తి బావిలో పడ్డ కోడిపుంజును రక్షించడానికి వెళ్లి ఊపిరాడక మృతి చెందాడు. మృతుని భార్య శాంతవ్వ తెలిపిన వివరాల ప్రకారం కవ్వాల గ్రామానికి చెందిన పోడేటి పోచ గౌడ్ అనే వ్యక్తి ఇంటి ముందు ఉన్న మంచినీళ్ల బావిలో శుక్రవారం సాయంత్రం సుమారు నాలుగు గంటల 30 నిమిషాల సమయంలో ఒక కోడిపుంజు పడిపోగా దానిని బావిలో నుండి బయటకు తీయడానికి బావిలోకి దిగాడు. కోడిపుంజును కాపాడే సమయంలో పోచన్న ఊపిరాడక బావిలోనే మృతి చెందినట్లు వివరించారు. మృతుని భార్య కండ్లే శాంతవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం లక్సెట్ పేట ప్రభుత్వాసుపత్ తరలించి దర్యాప్తు జరుపుతున్నట్టు తెలిపారు.



# ఉపాధి హామీ కూలీలకు మజ్జిక ప్యాకెట్లను పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ ఓజార్

**నంగునూరు నేషనలిస్ట్ వాయిస్,,**

నంగునూర్ మండలం పాలమాకుల గ్రామం లో మండుతున్న ఎండల దృష్ట్యా ఉపాధి హామీ కూలీలకు గ్రామ సర్పంచ్ పోతార బోయిన ఓజాల్ యాదవ్ శనివారం మజ్జిక ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కూలీలు వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పని ప్రదేశంలో తరచూ నీరు తాగుతూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. అనంతరం నూతనంగా గ్రామానికి వచ్చిన పంచాయతీ సెక్రటరీ ఉపాధి హామీ కూలీలకు పరిచయం చేసుకుని పని ప్రదేశం వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఏ కనకరాజు, టి ఏ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ పంచాయతీ సిబ్బంది కూలీలు పాల్గొన్నారు.



# కేశవపట్నంలో పురాతన కోనేరు పునరుద్ధరణకు విజ్ఞప్తి

**శంకరపట్నం ఏప్రిల్ 18 (నేషనలిస్ట్ వాయిస్) :**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని కేశవపట్నం గ్రామంలోని శ్రీ శ్రీమాన్ జీయర్ స్వామి మఠం వద్ద ఉన్న పురాతన కోనేరు ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురై దుస్థితిలో ఉందని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోనేరు పరిసర ప్రాంతం చెట్లు, పొదలు, ముల్లుపొదలతో పూర్తిగా నిండిపోవడంతో అది వినియోగానికి అనుకూలంగా లేకుండా మారిపోయింది.ఒకప్పుడు భక్తులు పవిత్ర స్నానాలు చేసి మొక్కులు తీర్చుకునే ఈ కోనేరు, ప్రస్తుతం శుభ్రత లేకపోవడం వల్ల ఉపయోగించలేని స్థితికి చేరింది. దీంతో భక్తులు కోనేరు వద్ద చేసే సంప్రదాయ పూజలు నిర్వహించలేక, గుడి ప్రాంగణంలోనే మొక్కులు తీర్చుకోవాల్సి వస్తోందని వారు పేర్కొంటున్నారు.స్థానిక భక్తుల ప్రకారం, ఈ కోనేరు ఆధ్యాత్మికంగా, సాంప్రదాయంగా ఎంతో ప్రాముఖ్యత కలిగినది. అయితే సరైన సంరక్షణ లేకపోవడం వల్ల దాని అసలు మహత్తు కోల్పోతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీ ప్రతినిధులు, గ్రామస్థులు కలిసి కోనేరు శుభ్రపరిచే చర్యలు తక్షణమే చేపట్టాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. కోనేరు చుట్టూ ఉన్న చెత్తను తొలగించి, నీటిని శుభ్రపరిచి, భద్రతా ఏర్పాట్లు చేసి తిరిగి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. కోనేరు పునరుద్ధరణ ద్వారా భక్తులకు సౌకర్యాలు కల్పించడమే కాకుండా, గ్రామంలోని ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడవచ్చని గ్రామ పెద్దలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలి

రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో బాధ్యతగా వ్యవహరించాలి : డిఎస్పీ ఆదినారాయణ

కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అరివ్

- ఆలివ్ అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న డిఎస్పీ

**భద్రాద్రి కొత్తగూడెం నేషనలిస్ట్ వాయిస్ప్రతినిధి 18.**

కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసులు శనివారం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో వాహనదారులకు వినూత్నంగా అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కొత్తగూడెం తిరిగి టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ పాల్గొన్నారు. ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమాలలో భాగంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి నిర్వహిస్తున్న అరివ్– ఆలివ్ ప్రోగ్రాంలో వాహనదారులకు స్వీట్లు,పండ్లు పంపిణీ చేసి రోడ్డు భద్రత నియమాలను పాటించాలని త్రీ టౌన్ పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డి.ఎస్.పి ఆదినారాయణ మాట్లాడుతూ ప్రతి ఏడాది ప్రకృతి వైపరీత్యాలలో మరణించే వారి కంటే రోడ్డు ప్రమాదాలలో మరణించే వారి సంఖ్య పెరుగుతుందని అన్నారు.రోడ్డు భద్రత నియమాలను పాటించడంలో ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణ కలిగి ఉండాలని కోరారు.హెల్మెట్,సీటు బెల్ట్ ధరించడం వలన ప్రాణాలను కోల్పోకుండా ప్రమాదాల నుండి బయటపడవచ్చని సూచించారు.ప్రజల భద్రత,శ్రేయస్సు కోసమే పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించి బాధ్యతగల పౌరులుగా మెలగాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.అనంతరం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# కృష్ణ ఎమ్మార్వో తీరే వేరు

- మధ్యాహ్నం 12:25 అయినా ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీ
- ఎండలో పడిగాపులు కాస్తున్న మండల ప్రజలు!
- పట్టించుకోని ఉన్నతాధికారులు.. విసిగిపోతున్న రైతులు

**కృష్ణ నేషనలిస్ట్ వాయిస్**

ప్రభుత్వ కార్యాలయాలంటే ప్రజలకు సేవ చేసే వేదికలు. కానీ కృష్ణ మండల తహశీల్దార్ కార్యాలయం మాత్రం ఇందుకు విరుద్ధంగా కనిపిస్తోంది. తహశీల్దార్ సమయ పాలన పాటించకుండా చేసిందే డ్యూటీ అన్న ట్లు అక్కడ పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లా కేంద్రానికి సుమారు 50 కిలోమీటర్ల దూరంలో, కర్ణాటక సరిహద్దులో ఉన్న ఈ మారుమూల మండలాన్ని అడిగేవారు లేకపోవడంతో రెవెన్యూ యంత్రాంగం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోంది. శనివారం మధ్యాహ్నం 12 గంటల 25 నిమిషాలు దాటినా తహశీల్దార్ తన సీటులోకి రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. భూమి రిజిస్ట్రేషన్లు, సర్టిఫికేట్లు మరియు ఇతర అత్యవసర సమస్యల కోసం మండలంలోని వివిధ గ్రామాలనుండి వచ్చిన రైతులు, సామాన్య ప్రజలు గంటల తరబడి కార్యాలయం బయట నిరీక్షించాల్సి వచ్చింది. తీరా అధికారులు లేకపోవడంతో చాలామంది చేసేదేమీ లేక వెనుతిరిగారు."మేము ఉదయం నుంచి వేచి చూస్తున్నాం. ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో ఎవరికీ తెలియదు. అడిగే నాథుడే లేడు," అని పలువురు రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం 18 నుంచి 20 రిజిస్ట్రేషన్లు ఉండగ రైతులు పడుగాపులు కాస్తున్నారు.జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఈ సరిహద్దు మండలాలపై లేకపోవడంతో అధికారుల ఈ నిర్లక్ష్యానికి కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో అడిందే ఆట.. పాడిందే పాట" అన్నట్లుగా రెవెన్యూ అధికారుల తీరు మారిందని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయం పై తహశీల్దార్ ను నేషనలిస్ట్ వాయిస్ఫోన్ లో సంప్రదించగా ఇప్పుడే ఆఫీస్ కు వచ్చను అని ఫోన్ కట్ చేశారు. సుమారు మధ్యాహ్నం టైం (12 గంటల 29 నిమిషాలు)ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించితహశీల్దార్ సమయపాలన పాటించేలా చూడాలన్నారు.మారుమూల మండలాల్లో అధికారుల హాజరుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి.అధికారులు ప్రజలకు సకాలంలో సేవలు అందేలా కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.





# హైకోర్టు రిటైర్డ్ జస్టిస్ బి చంద్రకుమార్ ని రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమన్యాయ కమిటీ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ప్రతినిధి 18.**

హైదరాబాద్ ఎల్బీనగర్ లో నివాసముంటున్న హైకోర్టు రిటైర్డ్ జస్టిస్ బి చంద్ర కుమార్ నీ జాతీయ ఆదివాసి రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ. మర్యాదపూర్వకంగా ఇంటికి వెళ్లి కలిసి కొన్ని ఆదివాసి సమస్యలను విన్నవించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు



# కలివేరు గ్రామ ఆదివాసీ మహిళల పేరిట ఇసుక సొసైటీ నీ ఏర్పాటు చెయ్యాలి

- ఇర్ప .రాజు దొర,ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ డిమాండ్....?

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ప్రతినిధి 18.**



చర్ల భద్రాచలం నియోజకవర్గం మండలం లోని కలివేరు గ్రామ పంచాయతీలో గల ఆదివాసీ మహిళల పేరిట ఇసుక సొసైటీ ఏర్పాటు చెయ్యాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ ఇర్ప .రాజు దొర డిమాండ్ చేశారు.ఇందులో భాగంగా శుక్రవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు..కలివేరు గ్రామంలో ఆదివాసీ మహిళల పేరిట ఇసుక సొసైటీ ఏర్పాటు చేసి ఆదివాసీ మహిళలు, జీవనోపాధి పొందె లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్ధికంగా అండదండలు అందించాలని ఇందుకోసం గిరిజన సంక్షేమ శాఖ భద్రాచలం ఐటిడిఏ ద్వారా ప్రత్యేక నిధులు విడుదల చేయ్యలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం నుండి సరైన ఆర్ధిక సహకారం ఇవ్వకపోతే ఆదివాసీ మహిళలు ప్రైవేట్ కాంట్రాక్టర్లను,బినామీలను బ్రోకర్ లను, గిరిజనేతరలను నమ్మి మోసపోవాల్సి వస్తోందన్నారు.ఈ విషయమై భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

# హెల్మెట్ రక్షణ పై అవగాహన కల్పిస్తున్న మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య

**(నేషనలిస్ట్ వాయిస్) ఏప్రిల్ 18, పినపాక**



అశ్వాపురం మండలం మొండికుంట: హెల్మెట్ పెట్టుకుని వాహనం నడుపుతూ జీవితం విలువైనది ప్రాణం తిరిగి రానిది హెల్మెట్ ధరించి రక్షణ పొందడి క్షేమంగా మీ ఇంటికి చేరండి హెల్మెట్ లేని ప్రయాణం మరణ శాసనం హెల్మెట్ తో ప్రయాణం సురక్షితం, రోడ్డు ప్రమాదంలో మన ఊరు నుండి ఒక్క ప్రాణం పోకూడదు మీ ఇంట్లో కన్నీటితో ఎవ్వరూ బాధ పడకూడదు ఊరు ప్రజలు సంతోషంగా ఉండాలి ప్రతి ఇంట్లో చిరు నవ్వులు పూయాలి రండి ఈ మహా యజ్ఞంలో అందరం భాగస్వాములవుదాం. పోలీస్ వారికి సహకరించండి వారు చెప్పేది మన క్షేమం కోసమే అని గ్రహించండి ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి బైక్ నడపాలని తెలుపుతూ తాను హెల్మెట్ ధరించి బైక్ నడుపుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తు అవగాహన కల్పిస్తున్న సర్పంచ్ మర్రి సంధ్యని పలువురు అభినందిస్తున్నారు.

# దేగాం గ్రామంలో 'మన గ్రామోర్ సెంటర్' ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి నిర్మల్....**

గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా భైంసాలోనిమన గ్రామోర్ సెంటర్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిభిరాలు నిర్వహించడం అభినంద నీయమని దేగాం సర్పంచ్ సిరం సుష్మ రెడ్డి అన్నారు.శనివారం దేగాం గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామ ప్రజల నుండి విశేష స్పందన లభించ శిబిరానికి హాజరైన గ్రామస్థులకు డాక్టర్ ద్వారా రక్తపోటు (బీపీ),వంటి సాధారణ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా వైద్య సలహాలు అందించారు. చిన్నారుల నుండి వృద్ధుల వరకు పెద్ద సంఖ్యలో హాజరై తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఆరోగ్యంతో పాటు ఆర్థిక భరోసా కూడా ముఖ్యమని ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రమాదాలు లేదా అనారోగ్య సమయాల్లో లిఇన్సూరెన్స్ (బీమా) పాలసీలుకుటుంబానికి ఎలా అండగా ఉంటాయో వివరించి, వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మన గ్రామోర్ సెంటర్ మేనేజర్ సోక్కల వెంకటేష్ సిబ్బంది సాయినాథ్లిరాజుమరియు పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# సుప్రీంకోర్టు తీర్పు వల్ల దళిత క్రైస్తవులకు అన్యాయం

పాస్టర్స్ జిల్లా అధ్యక్షుడు జీవన్ ఇండియా

ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజేష్

**నేషనలిస్ట్ వాయిస్జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జీవన్ ఇండియా మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ వ్యతిరేకమని సుప్రీంకోర్టు తీర్పు వలన దళిత క్రైస్తవులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ద్వారా మత స్వేచ్ఛ ఉంటుందని రాజ్యాంగానికి విరుద్ధంగా తీర్పు రావడంతో దళిత క్రైస్తవులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. కులం వేరు మతం వేరు కులం పుట్టుకతో వస్తుందని కానీ మతం నమ్మకానికి సంబంధించిందని మతం ఎప్పుడైనా మారతారని కులం మాత్రం ఎప్పటికీ అలాగే ఉంటుందని అన్నారు. చట్ట సవరణ విషయంలో దళిత క్రైస్తవులకు మద్దతుగా మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లకు ధన్యవాదాలు తెలియజేశారు. దళిత క్రైస్తవులు అణచివేతకు గురవుతున్నారని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం నిర్వీర్యం అవుతుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి దళిత క్రైస్తవులకు న్యాయం చేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజేష్ మాట్లాడుతూ ఐక్యతతో ఉన్న క్రైస్తవులను విడగొట్టేందుకు కుట్రలు జరుగుతున్నాయని క్రైస్తవులను కులాల వారిగా విభజించి ఐక్యతను విరిచి వేయాలని చూస్తున్నారని అన్నారు. క్రైస్తవ్యంలో అన్ని కులాల వారు ఉన్నారని కానీ దళిత క్రైస్తవులకు మాత్రమే సుప్రీంకోర్టు తీర్పు ద్వారా విడదీసే కుట్ర జరుగుతుందని అన్నారు. దళిత క్రైస్తవులను భయభ్రాంతులకు గురి చేయడానికి ఈ తీర్పు వచ్చిందని క్రైస్తవులందరూ ఒక్కతాటిపై ఉండి దళిత క్రైస్తవులకు న్యాయం జరిగే వరకు కలసి పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. దళిత క్రైస్తవుల పోరాటానికి దళిత సంఘాలు, ముస్లిం మైనార్టీలు అందరూ కూడా ఐక్యమత్యంతో కలిసి రావాలని దళిత క్రైస్తవులకు న్యాయం జరిగేంతవరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెనుకకు తీసుకునే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బి ఎలీషా, దేవయ్య, జాయింట్ సెక్రెటరీ నతానియల్, మీడియా కన్వీనర్ కులేరి కిషోర్ కుమార్, ఈసీ మెంబర్లు ప్రసాద్, స్టీరింగ్ కమిటీ సభ్యులు విద్యానందం, పౌల్, పాస్టర్లు ఏసు పాల్, ఐజయ్య, బి క్రీస్తు దాస్, గిద్యోను, జాన్, సంసోన్, తదితరులు పాల్గొన్నారు,



# యూనివర్సల్ కోచింగ్ సెంటర్ మరోసారి అందరి ప్రశంసలు అందుకుంది

**ఇబ్రహీంపట్నం, 18 ఏప్రిల్ నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం కేంద్రంగా విద్యా సేవలను అందిస్తున్న యూనివర్సల్ కోచింగ్ సెంటర్ మరోసారి విశిష్ట ఫలితాలతో అందరి ప్రశంసలు అందుకుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో ఈ సంస్థ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విశేష విజయాన్ని సాధించారు. మొత్తం 34 మంది విద్యార్థులు నవోదయ విద్యాలయాలలో ఉచిత విద్యకు ఎంపిక కావడం ద్వారా సంస్థ ప్రతిష్టను మరింతగా పెంచారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు కార్పొరేట్ స్థాయి పోటీని తట్టుకుని ఈ విజయాన్ని సాధించడం విశేషంగా చెప్పుకోవాలి. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గత ఏడు సంవత్సరాలుగా నిరంతరంగా విద్యా సేవలు అందిస్తున్న యూనివర్సల్ కోచింగ్ సెంటర్, తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తోంది. ప్రతి సంవత్సరం నవోదయ, సైనిక్ స్కూల్ ప్రవేశాలు వంటి ప్రతిష్టాత్మక పరీక్షలలో అధిక సంఖ్యలో విద్యార్థులను విజయపథంలో నడిపిస్తూ ముందంజలో కొనసాగుతోంది. ఈ సంవత్సరం వచ్చిన ఫలితాలు ఆ కృషికి నిదర్శనంగా నిలిచాయి. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులలో మోక్షిత్, ప్రణయ్ రాజ్, కె.జయప్రకాశ్, ఎం.వైదిక్, శ్రీఆదిత్యవర్ధన్, ఏ.హర్షిత్ తేజ్, అకిరానందన్, సమన్వీ, రిత్విక్, హిమాన్షు, తేజశ్విని, మోక్షజ్ఞ, నిహాళ్, అశ్వత్, సాయితనీష్, రేహాన్, హర్షిత్, జ్ఞానేష్, త్రివిక్రమ్, ఎన్.రిత్విక్, సాత్విక్, మోక్ష, అనీష్, సాయిప్రణవ్, వర్షిణి, చిత్రిక్, శ్రీమహా, వైష్ణవి, గౌతమ్, వంధన, చరణ్ తేజ్, గౌతమ్ వర్మ, ప్రణయ్ కుమార్, అభినయా తదితరులు తమ ప్రతిభను చాటుకున్నారు. వీరందరూ క్రమశిక్షణతో చదువుతూ, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో నిరంతరం శ్రమించి ఈ స్థాయికి చేరుకున్నారు. ఎంపికైన విద్యార్థులను శాలువాలతో సత్కరించి, వారి తల్లిదండ్రుల సమక్షంలో అభినందనలు తెలియజేశారు. ఈ విజయంతో సంస్థపై తల్లిదండ్రుల విశ్వాసం మరింత పెరిగింది. ఇదిలా ఉండగా, రాబోయే విద్యాసంవత్సరానికి సంబంధించిన నవోదయ, సైనిక్ కోచింగ్ తరగతులు మే రెండో వారంలో ప్రారంభమవుతాయని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఎ.బాలరాజ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆసక్తి గల విద్యార్థులు, తల్లిదండ్రులు



ముందుగానే నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 6302224279, 8885481117 సంప్రదించాలని కోరారు. .. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీయడం ద్వారా ఉచిత విద్యకు వారిని సిద్ధం చేసేందుకు గాను తమ కోచింగ్ సెంటర్ కృషి చేస్తోందని, విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం, క్రమశిక్షణ, మరియు నమ్మకం కలిపితే వారు ఏ స్థాయికైనా ఎదగగలరని మేము విశ్వసిస్తున్నట్లు చెప్పరు. ఈ సంవత్సరం 34 మంది విద్యార్థులు నవోదయలో సీట్లు సాధించడం మా సంస్థకు గర్వకారణంగా నిలిచిందని అన్నారు. కోచింగ్ సెంటర్ ఉపాధ్యాయుడు ధనంజయ్ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి ప్రత్యేకమైన ప్రతిభతో ఉంటాడని, ఆ ప్రతిభను గుర్తించి, సరైన దిశలో నడిపిస్తున్నట్లు, తాము కేవలం పాఠ్యాంశాలను బోధించడం మాత్రమే కాదు, వారిలో ఆత్మవిశ్వాసం పెంచడం, పోటీ భావనను పెంపొందించడం పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని వివరించారు.

# బయ్యారం అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు సీమంతం

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,ఏప్రిల్ 18.**

బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని హనుమంతుని గడ్డ అంగన్వాడీ కేంద్రంలో గర్భవతులకు సీమంతం కన్నుల పండుగగా నిర్వహించారు.గర్భిణిలకు పసుపు,కుంకుమ, స్వీట్లు,పూలు,పండ్లు,చీర, గాజులతో సాంప్రదాయబద్ధంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు గుగులోత్ శాంతి కిషన్ నాయక్,జగ్గుతండ సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ గర్భవతులకు సీమంతం ద్వారా పుట్టింటి వద్ద అందాల్సిన అపూర్వ గౌరవం అంగన్వాడి కేంద్రంలో అందాలని ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.ఈ వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా వున్న కారణంగా గర్భిణీలు ఎక్కువ నీరు త్రాగాలని,ప్రతి నెల క్రమం తప్పకుండ డాక్టర్ చెకప్ చేపించు కోవాలని వారు గర్భిణీలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎనుగుల ఉమా,అంగన్వాడీ టీచర్లు,విజయలలిత,లలిత,మంగమ్మ, కమలమ్మ, పద్మా, స్వప్న,పద్మా,ఆశా వర్కర్ ముకుంద తదితరులు పాల్గొన్నారు.



# రైతు ఏడ్చిన దేశం బాగుపడదు కేంద్రంపై పవన్ కుమార్ ఫైర్

**నంగునూర్ నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద భారీ మహాధర్నా కార్యక్రమం జరిగింది. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్, సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షుడు ఎండీ వహాబ్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు మాదూరి విజయ్ మోహన్, నారాయణరావుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కరుణాకర్, సిద్దిపేట రూరల్ మండల అధ్యక్షుడు చిటుకుల అనిల్ రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సాదుల పవన్ కుమార్ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు పూర్తిగా ప్రజా వ్యతిరేకమని గమనించారు. ముఖ్యంగా రైతులను మోసం చేస్తూ, వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే నిర్ణయాలు తీసుకుంటామని. రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. "ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన దేశం ఎప్పటికీ బాగుపడదు" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించకుండా, ఒప్పంద శక్తులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇక రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. యువత, రైతులు, నిరుద్యోగుల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.



# మహిళా సాధికారత బిల్లు, రాజకీయ వాస్తవాలు, ఆవేదన, ఆత్మపరిశీలన

## బెక్కం వేణుగోపాల్ రెడ్డి కొల్లాపూర్ నియోజక వర్గం

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

వీగిపోయిన మహిళా రిజర్వేషన్ బిల్లు దేశ వ్యాప్తంగా కోట్లాది మహిళల్లో ఆశలను రేకెత్తించినా, ఆచరణలో నిలవలేకపోయిన ఒక చారిత్రాత్మక అవకాశం. ఈ బిల్లును ప్రవేశపెట్టిన తీరు, దాని చుట్టూ నడిచిన రాజకీయ పరిణామాలు పరిశీలిస్తే మహిళల సాధికారత పట్ల నిజమైన నిబద్ధత కంటే, రాజకీయ ప్రయోజనాల లెక్కలు ముందుకు నడిపినట్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పైకి మహిళలపై ప్రేమ, గౌరవం అనే భావనను ప్రదర్శించినా, లోపల మాత్రం అవకాశవాద రాజకీయమే ప్రధాన పాత్ర పోషించినట్లుగా అనిపిస్తుంది. మహిళలకు సమాన హక్కులు, గౌరవం, రాజకీయ ప్రతినిధిత్వం కల్పించాల్సిన ఈ బిల్లు, మరోసారి రాజకీయాల బలిపీఠంపై నిలిచిపోయింది. బిల్లు వీగిపోయిందనే విషయం ప్రజలకు తెలిసిందే. కానీ దాని వెనుక ఉన్న ఉద్దేశాలు, వ్యూహాలు "నోట్లో ఒకటి, నొసటితో మరొకటి" అన్నట్టుగా ప్రజలకు బహిర్గతమవుతున్నాయి. మహిళా సాధికారత పేరుతో ముందుకు వచ్చిన ఈ చర్చలో, డిలిమిటేషన్ అంశాన్ని కలిపి తీసుకురావడం ద్వారా అసలు లక్ష్యం ఏమిటన్న అనుమానం సహజంగానే ఉత్పన్నమైంది. మహిళల అభ్యున్నతికి స్పష్టమైన మార్గదర్శకత ఇవ్వాల్సిన సమయంలో, రాజకీయ లాభ నష్టాల కోసం ప్రతిపక్షాలను బలహీనపరిచి, మహిళల మద్దతు పొందాలనే ప్రయత్నం కనిపించడం విచారకరం. ఇది కేవలం ఒక బిల్లు విఫలం కావడం మాత్రమే కాదు ఇది మహిళల ఆశలు, వారి స్వరం, వారి భవిష్యత్తుకు తాత్కాలిక నిరాకరణ. అయితే, ఈ పరిణామాన్ని ఒక రాజకీయ మలుపుగా కూడా చూడవచ్చు. అధికార పక్షంపై ప్రశ్నలు లేవనెత్తే ఈ సందర్భం, ప్రతి పక్షాలకు ఒక అవకాశం. కానీ ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే సామర్థ్యం, వ్యూహం, నాయకత్వం అవసరం. లేకపోతే, అదే పరిస్థితిని తిరగరాసే శక్తి మళ్లీ ప్రత్యర్థి వర్గాల చేతుల్లోకి వెళ్తుంది. ఈ సమయంలో అత్యంత అవసరమైంది అంతర్మథనం, ఆత్మపరిశీలన, మేధోమథనం. గతంలో యూపీఏ కాలంలో ఉన్నట్లు, అనుభవజ్ఞులైన నాయకత్వం, మేధావుల మార్గదర్శకత్వం ఎంతో కీలకం. ఆ కాలంలో డా. మన్మోహన్ సింగ్, ప్రణబ్ ముఖర్జీ, ఏ.కే. ఆంటోనీ, పి. చిదంబరం వంటి అనుభవజ్ఞుల మేధస్సును సమన్వయం చేస్తూ సోనియా గాంధీ తీసుకున్న నిర్ణయాలు రాజకీయంగా ఫలితాలను ఇచ్చాయి. అదే విధంగా సమగ్ర చర్చలు, వ్యూహాత్మక ఆలోచనలు లేకుండా, ప్రస్తుత శక్తివంతమైన నాయకత్వాన్ని ఎదుర్కోవడం సులభం కాదు అన్నది స్పష్టమైన వాస్తవం. రాబోయే రోజుల్లో తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ వంటి రాష్ట్రాల్లో రాజకీయ పరిణామాలు దేశ రాజకీయ దిశను ప్రభావితం చేయనున్నాయి. ఈ రాష్ట్రాల్లో వచ్చే ఫలితాలు, భవిష్యత్ జాతీయ రాజకీయ సమీకరణాలకు పునాది కావచ్చు. నా ఆలోచన ప్రకారం, ప్రస్తుత పరిణామాలు అధికార పక్షానికి ఒక హెచ్చరికలా కనిపిస్తున్నాయి. ఒక "కౌంట్ డౌన్" ప్రారంభమైనట్లు భావించవచ్చు. కానీ అదే సమయంలో, ప్రతిపక్షాలు తమ బలహీనతలను గుర్తించుకుని, సరైన వ్యూహంతో ముందుకు రాకపోతే, ఈ అవకాశమే మరోసారి చేజారిపోవచ్చు.



అలా అయితే, అధికార పక్షం తమ రాజకీయ పాచికలను మళ్లీ విజయవంతంగా ప్రయోగించే అవకాశం ఉంది. మహిళా సాధికారత ఒక నినాదం కాదు అది దేశ అభివృద్ధికి, సమానత్వానికి, ప్రజాస్వామ్య బలానికి మూలస్తంభం. అందుకే, దీనిపై రాజకీయ ప్రయోజనాల కంటే, నిజమైన నిబద్ధత, పారదర్శకత, కార్యాచరణ అవసరం. మహిళల భవిష్యత్తు, దేశ భవిష్యత్తుతో ముడిపడి ఉంది.

# శంకరపట్నంలో బీజేపీ మహిళా మోర్చా ధర్నా

## కాంగ్రెస్‌పై మహిళా వ్యతిరేకత ఆరోపణలు

**శంకరపట్నం ఏప్రిల్ 18 ( నేషనలిస్ట్ వాయిస్) :**

కరీంనగర్ జిల్లా శంకరపట్నంలో మహిళల హక్కులను నిర్లక్ష్యం చేస్తున్న పార్టీగా కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు వ్యక్తం చేస్తూ బీజేపీ మహిళా మోర్చా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శంకరపట్నం మండల కేంద్రంలో బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు చెర్ల అనిత ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చెర్ల అనిత మాట్లాడుతూ, సమాజంలో మహిళలు సగభాగంగా ఉన్నప్పటికీ, వారికి చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు భారతీయ జనతా పార్టీ పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టినప్పుడు, దానికి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకంగా ఓటు వేసిందని ఆరోపించారు. ఈ చర్య కాంగ్రెస్ పార్టీ మహిళల పట్ల ఉన్న వైఖరికి నిదర్శనమని విమర్శించారు. లింగపూర్ సర్పంచ్ మోరె స్వరూప మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా వ్యవహరించిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో దేశ మహిళలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. మహిళల హక్కుల పరిరక్షణలో కాంగ్రెస్ విఫలమైందని ఆమె విమర్శించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మహిళల అభివృద్ధి కంటే కొందరు నాయకులకే పదవులు కేటాయించడంపైనే దృష్టి సారించిందని ఆరోపించారు. సోనియా గాంధీ, ప్రియాంక గాంధీలకే అవకాశాలు కల్పిస్తారా? మిగతా మహిళలకు అవకాశం ఇవ్వకూడదా? అని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయడంలో బీజేపీ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, వంకాయగూడెం సర్పంచ్ ఎన్నెం మల్లేష్, గద్దపాక ఉప సర్పంచ్ జంగ జైపాల్, నాయకులు దొంగల రాములు, దాసారపు నరేందర్, కొయ్యడ అశోక్, రాసమల్ల శ్రీనివాస్, నిమ్మశెట్టి సంపత్, బొజ్జ సాయిప్రకాశ్, రెమిడి రాజిరెడ్డి పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# విజ్ఞాన్ కాలేజీ విద్యార్థుల ర్యాంకుల ప్రభంజనం!!

## కరస్పాండెంట్ రాజేష్!!

**నేషనలిస్ట్ వాయిస్‌వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి కొత్త బస్టాండ్ దగ్గర గల విజ్ఞాన్ కళాశాల ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాలలో బైపిసి మొదటి సంవత్సరం చదువుతున్న గంగ భవనీ. అమలేశ్వరి లకు 436 మార్కులతో రాష్ట్రస్థాయి నాలుగవ ర్యాంకుతో నిలిచారు అదేవిధంగాఎంపీసీ రెండవ సంవత్సరం భవాని 992 మార్కులతో రాష్ట్ర స్థాయి ఐదవ ర్యాంకులు సాధించడమే కాకుండా బైపిసి మొదటి సంవత్సరంలో రాణి 440/431 ఎంపీసీ మొదటి సంవత్సరంలో 470 కృష్ణ కుమార్ జి ప్రియాంక 454 సీఈసీ మొదటి సంవత్సరంలో 500 మార్కులకు గాను అశోక్ కుమార్ 473 బబ్లు నాయక్ 456 సీనియర్ ఎంపీసీ నందు నందు 1000/986 సి దివ్యకు ఎస్ ఎన్ డి సోయల్ 986 సీనియర్ సీఈసీ 1000 ఆర్ గణేష్ 975.. సీనియర్ బైపీసీలో 1000 మార్కులకు గాను వాకిటి పావని 975 ఎస్ చందు 975 మార్కులను సాధించారు ర్యాంకులను సాధించినటువంటి విద్యార్థులను కరస్పాండెంట్ రాజేష్ డాక్టర్ క్రాంతి ప్రిన్సిపాల్ సికామనిలు అభినందించి సత్కరించారు





# నేడు సాయంత్రం పాలమాకులలో హిందూ సమ్మేళనం

**హిందూ సమ్మేళన కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు.**

**ముఖ్యఅతిథిగా పాల్గొననున్న అహోబిల రామానుజ జీయర్ స్వామి.**

**హిందూ బంధువులందరూ తరలిరావాలని పిలుపునిచ్చిన పిడికిరాళ్ల అశోక్ కుమార్**

**శంషాబాద్. ఏప్రిల్ 18. నేషనలిస్ట్ వాయిస్.**

హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి పక్కన పాలమాకుల గ్రామంలో ఆదివారం సాయంత్రం హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. భారతదేశంలోని హిందువులకు హిందూ ధర్మం ఆత్మ అని దానిపై ప్రజలందరికీ అవగాహన కల్పించడంతోపాటు ఐక్యతను పెంపొందించడం కోసం హిందూ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు . పాలమాకుల గ్రామానికి చెందిన పిడికిరాల అశోక్ కుమార్ అధ్యక్షతన ఆదివారం సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు జరిగే కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు అని తెలిపారు. పాలమూరు గురువీర పీఠాధిపతి . దేవి ఉపాసకులు శ్రీశ్రీశ్రీ గౌరయ్య స్వామి. భాగ్యనగర్ విభాగ ప్రచారక్ అలువాల అచ్యుతు జి. విద్యా భారతి బాలిక విద్యా క్షేత్ర సహ సంయోజక్ పోల రాజేశ్వరి మహిళా వక్తగా హాజరుకానున్నారు . ఈ కార్యక్రమంలో పాలమాకుల సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్ . పెద్ద తూప్రా సర్పంచ్ సుమలత రాజు యాదవ్. ముచ్చింతల సర్పంచ్ కత్తుల సుభాష్. పెద్ద తూప్రా తండా సర్పంచ్ బిక్య నాయక్. మదనపల్లి సర్పంచ్ కృష్ణమోని మౌనిక ఆంజనేయులు ముదిరాజ్. మదనపల్లి పాత తండా సర్పంచ్ నీలా మోహన్ నాయక్. పిల్లిని కూడా సర్పంచ్ పానుగంటి స్వర్ణలత నరసింహ తదితరులు హాజరుకానున్నారు. స్థానిక ప్రముఖులు కోశాధికారి రోళ్ళ రమేష్ గౌడ్. ప్రభాకర్ యాదవ్. ఎం కిషన్ జి. యాదగిరి. సురేష్. సిహెచ్ కృష్ణ గౌడ్. పి ఆంజనేయులు యాదవ్ . ఎం నర్సింగ్ రావు మనోజ్ కుమార్. పి శ్రీకాంత్. బి రమేష్ యాదవ్ తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.



# ఘనంగా యూకేజీ, ఎల్కేజీ విద్యార్థులకు కిండెన్ గార్డెన్ ప్రోగ్రాం

**- అతి తక్కువ ఫీజు తో నాణ్యమైన విద్య ను అందిస్తున్నాం**

**- కరస్పాండెంట్ బిడారి సతీష్**

**వెల్గటూర్ ఏప్రిల్ 18(నేషనలిస్ట్ వాయిస్)**

మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల లో శనివారం రోజున ఎల్కేజీ విద్యార్థులకు కిండర్ గార్డెన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. యూకేజీ విద్యార్థులు ఉన్నత బాలవిహార్ తరగతి ముగించుకుని ఒకటో తరగతి వెళుతున్న సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి వరుసగా జవహర్ నవోదయ పాఠశాలో సీటు సాధిస్తున్న ఏకైక విద్య సంస్థ అతి తక్కువ ఫీజులతో కార్పొరేట్ పాఠశాలకు దీటుగా విద్యనందిస్తున్న ఏకైక పాఠశాల శ్రీ చైతన్య పాఠశాల అని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలో అబాకస్ వేదిక్ గణితం ను పిల్లలకు అందిస్తున్న ఏకైక పాఠశాల శ్రీ చైతన్య అని తెలిపారు.తదనంతరం ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులకు తరగతి ఉపాధ్యాయులు సర్టిఫికెట్. అబాకస్,వేదిక్ గణితం లో మెరిట్ సాధించిన విద్యార్థులకు గోల్డ్ ,సిల్వర్ మెడల్ అబాకస్ అండ్ వేదిక్ గణిత ఉపాధ్యాయులు అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజేష్, వనజ,నవ్య, అనూష, సాహితి,కార్తిక, స్వప్న,సువర్ణ,శిరీష,మానస, శిరీష,అనిత,కీర్తి,ఆండాళ్ రజిత,కళ్యాణి, సంధ్య, మల్లీశ్వరి,రజిత,అంజలి, మంజు భార్గవి విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కొత్తగూడెం కార్పొరేషన్ లో ప్రజల కోసం దూసుకెళ్తున్న మేయర్ మూడ్ గణేష్

**వేసవి వేడిని ఎదుర్కొనేందుకు ప్రత్యక్షంగా రంగంలోకి దిగిన మేయర్ మూడ్ గణేష్!**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ప్రతినిధి 18.**

కొత్తగూడెం కార్పొరేషన్ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా ఉండాలని సంకల్పంతో మేయర్ మూడ్ గణేష్ స్వయంగా ముందుండి పలు కీలక ప్రాంతాల్లో చలివేంద్రాలను ప్రారంభించారు.ప్రజల అవసరాలపై అప్రమత్తంగా స్పందిస్తూ అమలు స్థాయిలో చర్యలు తీసుకుంటున్న నాయకత్వం ఇదే అని మేయర్ గణేష్ మరోసారి నిరూపించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ లలిత కుమారి, వివిధ పార్టీల కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే ప్రాంతాల్లో చలివేంద్రాల ఏర్పాటు రామవరం ( కొత్తగూడెం) హెడ్ ఆఫీస్(కొత్తగూడెం)పోస్ట్ ఆఫీస్(కొత్తగూడెం)బస్టాండ్ ఆటో స్టాండ్(కొత్తగూడెం) రైల్వే స్టేషన్(కొత్తగూడెం)కూరగాయల మార్కెట్(కొత్తగూడెం)దమ్మపేట సెంటర్ (పాల్వంచ) అంబేద్కర్ సెంటర్ (పాల్వంచ)మున్సిపల్ ఆఫీస్ (పాల్వంచ)బస్టాండ్ (పాల్వంచ) లలో ప్రజల కష్టాన్ని అర్థం చేసుకుని వెంటనే పరిష్కారం చూపిస్తున్న మేయర్ మూడ్ గణేష్ నాయకత్వంపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.ప్రజల సేవే లక్ష్యంఅనే నినాదాన్ని కార్యరూపంలో చూపిస్తున్న నాయకుడు మేయర్ మూడ్ గణేష్.






# మహిళా కాంగ్రెస్ సన్నాహక సమావేశం లో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి

**తొర్రూరు ఏప్రిల్18(నేషనలిస్ట్ వాయిస్)**

ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ సమావశంహన్మకొండలోని డి సి సి భవన్ లో రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో ఉమ్మడివరంగల్ జిల్లా మహిళకాంగ్రెస్సన్నాహక సమావేశం శనివారంఘనంగానిర్వహించారు..ఈసమావేశానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, మహిళల భాగస్వామ్యం పార్టీ బలోపేతానికి కీలకమని తెలిపారు.రాబోయేకార్యక్రమాల్లో మహిళ కాంగ్రెస్ నేతలు చురుకుగా పాల్గొని పార్టీని మరింత బలపరచాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య నగర మేయర్ గుండు సుధారాణి , హన్మకొండ జిల్లా అధ్యక్షులు మరియు చైర్మన్ ఇనుగులా వెంకట్రామిరెడ్డి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆయూబ్ ఖాన్ గారుపాల్గొన్నారు..సమావేశంలో మహిళ కాంగ్రెస్ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.



# అత్యధిక న్యూరో క్రిటికల్ కేర్ తో 40ఏళ్ల రోగి ప్రాణాలు కాపాడిన యశోద ఆసుపత్రి వైద్యులు

**ఇబ్రహీంపట్నం, 18 ఏప్రిల్ నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, ప్రాణాపాయ స్థితిలో ఉన్న మెదడు రక్తస్రావం కేసులో అత్యాధునిక న్యూరో క్రిటికల్ కేర్‌తో 40 ఏళ్ల రోగి ప్రాణాలు కాపాడిన యశోదా ఆసుపత్రి వైద్యులు శనివారం ఇబ్రహీంపట్నంలోని శ్రీకాళ కన్వెన్షన్ హాల్లో పత్రిక సమావేశంలో యశోద హాస్పిటల్ డాక్టర్స్ మాట్లాడుతూ. సమయానికి ఖచ్చితమైన నిర్ధారణ, నిపుణుల న్యూరో క్రిటికల్ కేర్, మల్టీడిసిప్లినరీ వైద్య బృందం సమన్వయంతో హైదరాబాద్ మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో 40 ఏళ్ల పురుషునిలో ఏర్పడిన ప్రాణాపాయమైన అక్యూట్ హీమరేజిక్ స్ట్రోక్ కేసును విజయవంతంగా నిర్వహించారు. ఇటువంటి కేసులు అత్యంత ప్రమాదకరమైనవి, ఎందుకంటే మెదడులో ఆకస్మికంగా రక్తస్రావం జరిగి, అంతర్గత ఒత్తిడి పెరిగి, ముఖ్యమైన మెదడు భాగాలపై ఒత్తిడి ఏర్పడి, సమయానికి చికిత్స అందించకపోతే శాశ్వత నాడీ నష్టం లేదా మరణానికి దారితీసే ప్రమాదం ఉంది. ప్రత్యేకంగా సెరెబెల్లం ప్రాంతంలో రక్తస్రావం జరగడం ఒక అత్యవసర న్యూరోలాజికల్ పరిస్థితి. ఈ ప్రాంతంలో రక్తం వేగంగా పేరుకుపోవడం వల్ల శరీర సమతుల్యత, కదలికలు, ప్రాణాధార వ్యవస్థలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. చికిత్సలో ఆలస్యం జరిగితే రోగి పరిస్థితి వేగంగా విషమించి కోమా లేదా మరణానికి దారితీయవచ్చు. ఈ కేసులో రోగి ఆకస్మికంగా తీవ్రమైన తలనొప్పి, అధిక వాంతులతో ఆసుపత్రికి రావడం జరిగింది. ఇవి అత్యంత ముఖ్యమైన హెచ్చరిక లక్షణాలు అయినప్పటికీ చాలాసార్లు నిర్లక్ష్యం చేయబడతాయి. రోగి పరిస్థితి తీవ్రతను వెంటనే గుర్తించిన వైద్యులు ఆధునిక పరీక్షలు నిర్వహించగా, సి టీ స్కాన్‌లో ఎడమ సెరెబెల్లంలో రక్తస్రావం (లెఫ్ట్ చేరెబళ్ళారి బ్లీడింగ్ ), మాస్ ఎఫెక్ట్, స్వల్ప హైడ్రోసెఫలస్ ఉన్నట్లు తేలింది. దీంతో వెంటనే ఐసీయూలో అత్యవసర చికిత్స ప్రారంభించారు.అత్యాధునిక న్యూరో క్రిటికల్ కేర్ నిర్వహణ సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డా. శ్రీనివాస్ బొట్ల ఆధ్వర్యంలో రోగిని ఐసీయూలో చేర్చి ప్రత్యేక వైద్య ప్రోటోకాల్ ప్రకారం చికిత్స అందించారు. రోగికి అప్పటికే క్రానిక్ రుమాటిక్ హార్ట్ డిసీజ్ (సి ఆర్ హెచ్ డి ), తీవ్రమైన మైట్రల్ స్టెనోసిస్ (ఏం ఎస్ ), మైట్రల్ రిగర్జిటేషన్ (ఏం ఆర్ ) ఉండటం యాంటికోగ్యులెంట్ మందులు వాడటం వల్ల రక్తస్రావ ప్రమాదం మరింత పెరిగింది. దీనిని దృష్టిలో ఉంచుకుని న్యూరో, కార్డియాలజీ, క్రిటికల్ కేర్ నిపుణులు కలిసి సమన్వయంతో చికిత్స అందించారు.యాంటికోగ్యులెంట్ మందులను తక్షణమే నిలిపివేశారు రక్తస్రావ స్థితిని గమనించేందుకు పునరావృత సి టీ స్కాన్‌లు నిర్వహించారు మెదడు వాపును తగ్గించేందుకు యాంటీ, ఎడిమా చికిత్స అందించారు ఫిట్స్ నివారణకు యాంటీఎపిలెప్టిక్ మందులు ఇచ్చారు రక్త గడ్డకట్టే సమస్యలను సరిచేయడానికి ఎఫ్ ఎఫ్ పి రక్త మార్పిడి చేశారు న్యూరోలాజికల్ హీమోడైనమిక్ పరామితులను నిరంతరం పర్యవేక్షించారు ఐవీ ఫ్లూయిడ్స్, ఫిజియోథెరపీ, ఇతర సహాయక చికిత్సలు అందించారు పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉన్నప్పటికీ శస్త్రచికిత్స అవసరం లేకుండా, జాగ్రత్తగా పర్యవేక్షిస్తూ కన్జర్వేటివ్ విధానంలోనే చికిత్స అందించారు. అద్భుతమైన ఫలితం సమయానికి చికిత్స, నిపుణుల పర్యవేక్షణతో రోగి క్రమంగా కోలుకున్నాడు. పూర్తి స్పృహను తిరిగి పొందాడు ఆదేశాలకు స్పందించడం ప్రారంభించాడు చేతులు, కాళ్లు సాధారణంగా కదిలించాడు శరీర ప్రధాన లక్షణాలు స్థిరంగా మారాయి ఆసుపత్రిలో ఉన్నంత కాలం ఎలాంటి న్యూరోలాజికల్ క్షీణత కనిపించలేదు రోగిని పూర్తిగా స్థిర ఆరోగ్య పరిస్థితిలో డిశ్చార్జ్ చేశారు. వైద్యుల అభిప్రాయాలు సెరెబెల్లార్ హీమరేజ్ చాలా ప్రమాదకరమైన పరిస్థితి. మెదడులో ఈ ప్రాంతం పరిమిత స్థలం కలిగి ఉండటం వల్ల స్వల్ప ఒత్తిడి పెరిగినా తీవ్రమైన ప్రభావం చూపుతుంది. ఈ కేసులో సమయానికి నిర్ధారణ, నిరంతర పర్యవేక్షణ, మల్టీడిసిప్లినరీ సమన్వయం వల్ల శస్త్రచికిత్స



అవసరం లేకుండా రోగిని కాపాడగలిగాము. సమయోచిత నిర్ణయాలు ఈ విజయానికి ప్రధాన కారణం. డా. శ్రీనివాస్ బొట్ల, సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్, యశోదా ఆసుపత్రి, మలక్ పేట్ ఈ కేసులో రోగికి ముందుగానే ఉన్న క్రానిక్ రుమాటిక్ హార్ట్ డిసీజ్, తీవ్రమైన మైట్రల్ స్టెనోసిస్ మైట్రల్ రిగర్జిటేషన్ వంటి గుండె సంబంధిత సమస్యలు ఉండటం, అలాగే యాంటికోగ్యులెంట్ మందులు వాడటం వల్ల చికిత్స మరింత క్లిష్టంగా మారింది. మెదడు రక్తస్రావం జరిగిన సమయంలో రక్తస్రావం పెరగకుండా నియంత్రించడం, అదే సమయంలో గుండె సంబంధిత ప్రమాదాలను తగ్గించడం అత్యంత కీలకంగా మారింది. సమయానికి యాంటికోగ్యులెంట్ మందులను నిలిపివేయడం, రక్త గడ్డకట్టే లోపాలను సరిచేయడం, నిరంతర హీమోడైనమిక్ పర్యవేక్షణ ఈ కేసు విజయానికి ప్రధాన కారణాలు. గుండె, నాడీ సంబంధిత సమస్యలు కలిసివచ్చిన క్లిష్ట పరిస్థితుల్లో మల్టీడిసిప్లినరీ సమన్వయం ఎంత ముఖ్యమో ఈ కేసు స్పష్టంగా చూపిస్తుంది. డా. సి. సంతోష్ కుమార్, కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మలక్ పేట్ ఈ కేసు ప్రాధాన్యత ఈ కేసు ద్వారా స్పష్టమవుతున్న అంశాలు: ప్రాణాపాయ న్యూరోలాజికల్ పరిస్థితులను ముందుగానే గుర్తించడం బ్రెయిన్ హీమరేజ్‌లో న్యూరో క్రిటికల్ కేర్ ప్రాముఖ్యత హై-రిస్క్ కేసుల్లో మల్టీడిసిప్లినరీ సమన్వయం అవసరం సెరెబెల్లార్ రక్తస్రావాన్ని శస్త్రచికిత్స లేకుండా విజయవంతంగా నిర్వహించడం హార్ట్ సమస్యలతో కూడిన క్లిష్ట కేసులను సమర్థవంతంగా నిర్వహించడం యశోదా ఆసుపత్రి యాజమాన్యం స్పందన ఈ కేసు యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్‌పేట్‌లో అందుబాటులో ఉన్న నైపుణ్యం, అత్యాధునిక న్యూరో క్రిటికల్ కేర్ సదుపాయాలు, సమగ్ర మల్టీడిసిప్లినరీ వైద్య విధానాలకు నిదర్శనమని ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. ప్రత్యేక న్యూరో సర్జరీ సేవలు, ఆధునిక ఇమేజింగ్ సదుపాయాలు, నిరంతర ఐసీయూ పర్యవేక్షణ, వ్యక్తిగత చికిత్స విధానాలు ఈ ప్రాణాపాయ పరిస్థితిని విజయవంతంగా ఎదుర్కొనడంలో కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్‌పేట్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ, యశోదా ఆసుపత్రులు అన్ని శాఖల్లోనూ అత్యాధునిక వైద్య సదుపాయాలు, నిపుణులైన వైద్యులు, సమగ్ర చికిత్స వ్యవస్థలతో క్లిష్టమైన న్యూరోలాజికల్ అత్యవసర పరిస్థితులను కూడా అత్యుత్తమ ఫలితాలతో నిర్వహిస్తున్నాయని తెలిపారు. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో కూడా రోగి పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, అంతర్జాతీయ ప్రమాణాల వైద్య సేవలను అందించడం తమ లక్ష్యమని వారు స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకోసం సంప్రదించాల్సిన నెంబర్లు - ఎ. వాసుకిరణ్ రెడ్డి 97057 71230 / 99499 98378

# తుడుం దెబ్బ పత్రికా ప్రకటన పినపాక నియోజకవర్గం

**(నేషనలిస్ట్ వాయిస్) ఏప్రిల్ 18, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలో మణుగూరు మండలం గుట్ట మల్లారం రెవిన్యూ సర్వే నెంబర్ 38,39,49 పరిధిలో చెరువులు కుంటలు నాళాలు అక్రమ పై ఇరిగేషన్, రెవిన్యూ తదితర డిపార్ట్మెంట్ లు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని తుడుం దెబ్బ డిమాండ్.ఈ సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు అలెం కోటి మాట్లాడుతూ గుట్ట మల్లారం ఏరియాలో గతంలో రోడ్లు వర్షాలకు కొట్టుకు పోయిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి ఆస్తి నష్టం జరిగిందని గుర్తు చేశారు. సింగరేణి,ఓపెన్ కాస్ట్ నుండి బొగ్గు తీస్తూ నాళాలను కబ్జా చేస్తుంటే సింగరేణి అధికారులు మరియు చెక్ పోస్ట్ లు, ఇరిగేషన్, రెవెన్యూ తదితర ఉన్నత స్థాయి అధికారులు అక్రమాలకు సపోర్ట్ చేస్తున్నారా?అని ఈ సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఉపాధ్యక్షులు అలెంకోటి ప్రశ్నించారు? హెవీ వాటర్ ప్లాంట్ ఎంప్లాయ్ బానోతు కోటేశ్వరరావు కి చట్టాలు చుట్టాలా , అధికారులు ఏం చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగస్తునికి అసైన్మెంట్ పట్టాలు ఎలా చేశారు ఈ ప్రభుత్వ అధికారులు. నాలా కరవెన్సన్ పర్మిషన్ ఉంటే పట్టాదారే వ్యవసాయపు భూమిని వ్యవసాయ యాత్ర గా నిర్మించుకోవచ్చు చట్టపరంగా కానీ చట్ట వ్యతిరేకంగా గిరిజనేతరులు నిర్మాణాలు చేపట్టారు . చట్ట విరుద్ధంగా వన్ బై సెవెంటీ 1/70 చట్టాన్ని ఉల్లంఘిస్తూ వ్యాపార సముదాయాలు గిరిజనేతర ఇతరులు ఎలా కొనుగోలు చేస్తారు?వారికి ఇంటి పనులు కరెంటు మీటర్లు ఎలా వస్తాయి ఏజెన్సీ ప్రాంతం ఐదో షెడ్యూల్ భూభాగంలో వచ్చే ఆదివారం కల్లా అక్రమ నిర్మాణాల పై పైన పేర్కొన్న విషయాలపై క్రిమినల్ కేసు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం. మా యొక్క ఆదివాసి చట్ట ఉల్లంఘిస్తున్న బానోతు కోటేశ్వరరావు పై ఇరిగేషన్ రెవెన్యూ డిపార్ట్మెంట్లు చర్యలు తీసుకోకుంటే భారీ మీటింగు ర్యాలీ ఉంటుందని లంబాడీలను తొలగించే దాకా తుడుం దెబ్బ విశ్రమించబోదు.వారి యొక్క చట్టవ్యతిరేక చర్యలను తీవ్రంగా ఖండించి ప్రత్యక్షంగా మేమే ప్రజల ద్వారా తగిన గుణపాఠం చెప్తామని ఈ సందర్భంగా తుడుందెబ్బ,హెచ్చరిస్తుంది.





# రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం! - డీసీపీ బి, రామ్ రెడ్డి

**సుల్తానాబాద్ ఏప్రిల్-18 నేషనలిస్ట్ వాయిస్**

అరైవ్ అలైవ్ కార్యక్రమం లో భాగంగా, సుల్తానాబాద్ పట్టణం కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తాలో ఎస్సై చంద్రకుమార్ ఆధ్వర్యంలో పాఠశాల బస్ డ్రైవర్లు, లారీ, వ్యాన్ ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి పెద్దపల్లి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ బి. రామ్ రెడ్డి సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి హాజరై, డ్రైవర్లకు రక్షణాత్మక డ్రైవింగ్ డిఫెన్స్ వ్ డ్రైవింగ్ విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రోడ్డు భద్రత ప్రాముఖ్యత, ట్రాఫిక్ నిబంధనల పాటింపు అవసరం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, అతివేగం మరియు నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత వంటి కీలక అంశాలపై వివరించారు.ట్రాఫిక్ నియంత్రణను మెరుగుపరిచేందుకు ముఖ్య జంక్షన్‌ల వద్ద సిగ్నల్ బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారికి అవగాహన కల్పించేందుకు ముప్పై ఐదు హెల్మెట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ , గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు వార్డుల కౌన్సిలర్ లు గాజుల రాజమల్లయ్య, చింతల రాజు, సిద్ధ తిరుపతి, అమిరి శెట్టి శ్రావణి రాకేష్, సర్పంచులు, కోదాటి సాయికిరణ్, మియాపూర్ సర్పంచ్ పోచాలు, దన్నాయక్ దామోదర్ రావు, మెంగాని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..





# మహిళా బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలి!!

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వారణాసి!!

**నేషనలిస్ట్ వాయిస్‌వనపర్తి జిల్లా ప్రతినిధి**

చట్టసభలలో మహిళలకు 33% రిజర్వేషన్స్ బిల్లును కాంగ్రెస్ అడ్డుకోవడం పై మహిళా మోర్చా ఆధ్వర్యంలో రాజీవ్ చౌరస్తాలో నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వారణాసి కల్పన మాట్లాడుతూ ఏప్రిల్ 17వ తేదీ భారత చరిత్రలో ఒక చీకటి దినం అని మహిళా సాధికారత గురించి వేదికల మీద గంభీర ఉపన్యాసాలు ఇచ్చే కాంగ్రెస్ పార్టీ మరియు 'ఇండి' కూటమి నాయకుల అసలు రంగు నేడు పార్లమెంటు సాక్షిగా బయటపడిందని మహిళా శక్తి వందన అధినియం బిల్లు పట్ల మీ వైఖరి చూస్తుంటే, మీది 'ఇండి' కూటమి కాదు, ఒక మహిళా వ్యతిరేక కూటమి అని స్పష్టమవుతోందని తీవ్రంగా విమర్శించారు. దేశ జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ తీసుకున్న చారిత్రక నిర్ణయాన్ని అడ్డుకోవడం అక్షరాలా మహిళలకు మీరు చేసిన ద్రోహం,విపక్షాల మొండి వైఖరి వల్ల నేడు దేశ మహిళలు తమ హక్కులను కోల్పోయారని ఇండి కూటమి అడ్డుకుంది బిల్లును కాదు.. ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని అడ్డుకున్నారని పార్లమెంటులో ప్రధాని నరేంద్ర మోదీ , హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రతిపక్షాలు లేవనెత్తిన ప్రతి కుంటి సాకుకు, ప్రతి ప్రశ్నకు నిండు సభలో అత్యంత స్పష్టతతో సమాధానమిచ్చారని అయినా సరే, కేవలం రాజకీయ లబ్ధి కోసం, మోడీకి క్రెడిట్ రాకూడదనే అక్కస్సుతో ఈ బిల్లును అడ్డుకోవడం చూస్తుంటే, విచ్ఛిన్నకర రాజకీయాలే వీరికి ముఖ్యమని దశాబ్దాల పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్, మహిళా బిల్లును కేవలం ఎన్నికల మేనిఫెస్టోలకే పరిమితం చేసింది తప్ప, చిత్తశుద్ధితో అమలు చేయలేదన్నారు. మోదీ ప్రభుత్వం ఒక సాహసోపేతమైన అడుగు వేస్తుంటే, మద్దతు ఇవ్వాల్సింది పోయి అడ్డుతగలడం వీరి ద్వంద్వ నీతికి నిదర్శనం.మహిళలకు ద్రోహం చేయడంలో అందరూ ఏకమయ్యారని మహిళా శక్తికి అడ్డుకట్ట వేయాలని చూస్తున్న ప్రతిపక్షాలకు, కాంగ్రెస్



కూటమికి రాబోయే 2029 ఎన్నికల్లో దేశంలోని ప్రతి ఆడబిడ్డ తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్ వారణాసి కల్పన ఉపాధ్యక్షులు గోర్ల బాబురావు కోశాధికారి బండారు కుమారస్వామి కౌన్సిలర్లు డి నిర్మల నారాయణ ఎం విజయసాగర్ సీనియర్ నాయకులు ఆగపువ్వ కుమార్ ధ్యారపోగు నారాయణ దాసరాజు ప్రవీణ్ నారీ శక్తి వందన్ అభినయం జిల్లా కమిటీ సభ్యులు కవిత కొమ్ము శ్రీనివాస్ నల్లబోతుల అరవింద్ కార్యదర్శి సరోజ పెద్దమందడి మండల అధ్యక్షులు చెన్నయ్య పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి నవీన్ చారి ఓబీసీ అధ్యక్షుడు నల్లబోతుల రవి కంటెస్టెంట్ కౌన్సిలర్లు భాష పోగు నరసింహ మమత కాంచన ముందే కోటి వెంకటేష్ చిన్న రాయుడు పవన్ చాణక్య తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్సిని జూన్ 2 లోపు ప్రకటించాలి

## - టీజీ జెఎసి రాష్ట్ర నాయకులు జాడి రాజన్న డిమాండ్

**జన్నారం 18 ఏప్రిల్( నేషనలిస్ట్ వాయిస్)**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలపై పరిష్కరించాలని టీజీ జెఏసి నాయకులు జాడి రాజన్న డిమాండ్ చేశారు. శుక్రవారం జన్నారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండల, డివిజన్ మరియు జిల్లా కేంద్రాలలో శుక్రవారంనాడు మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగ, ఉపాధ్యాయ , కార్మిక పెన్షనర్లు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు.2వ పి.ఆర్.సి ( పి ఆర్ సి ) కమిటీ వేసి 30 నెలలు గడుస్తున్నా నివేదిక రాకపోవడంపై నిరసన వ్యక్తం చేస్తూ, వెంటనే నివేదికను తెప్పించి 51% ఫిట్‌మెంట్‌తో జూన్ 2వ తేదీలోపు 2వ పి.ఆర్.సిని అమలు చేయాలన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 13,000 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. కొత్త ఈ హెచ్ ఎస్ (జుఎజుశ్రీశీఎవవం ఎఝశ్రీష్ట్ర ూఎష్ట్రవవఎవ) విధానాన్ని. వెంటనే అమల్లోకి తీసుకురావాలన్నారు.ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రత కోసం నగదు రహిత చికిత్సను తక్షణమే అందుబాటులోకి తేవాలని కోరారు. ప్రస్తుతం ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్ )ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని ( ఓ పి ఎస్ ) పునరుద్ధరించాలని కోరారు.ముఖ్యంగా 01/09/2004 కంటే ముందు నోటిఫికేషన్ ద్వారా నియామకమైన వారికి వెంటనే పాత పెన్షన్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 15.25 లక్షల ఉద్యోగుల, పెన్షనర్ల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ఈ 4 ప్రధాన డిమాండ్లతో పాటు ఇతర 64 పెండింగ్ అంశాలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు. తదనంతరం టీజీజేఏసీ నాయకులు మండల తహసీల్దార్ ను కలిసి మెమోరాండం సమర్పించి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీజీజేఏసీ నాయకులు కట్ట రాజమౌళి,తుంగూరి గోపాల్,అనుముల రాజన్న సత్యనారాయణ, నర్సయ్య,=. శ్రీనివాస్, భూమన్న, బుచ్చన్న, రాజారావు తదితరులు పాల్గొన్నారు.



# క్లిష్ట శస్త్రచికిత్స విజయవంతం

## పెద్దపల్లి ఆసుపత్రి సేవలు ప్రశంసనీయం

**పెద్దపల్లి జిల్లా: ఏప్రిల్ 18 (నేషనలిస్ట్ వాయిస్‌ప్రతినిధి):**

పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ మాత శిశు ఆసుపత్రి క్లిష్టమైన శస్త్రచికిత్సలకు నిలయంగా నిలుస్తోంది. పెద్దపల్లి కు చెందిన 14 ఏళ్ల బాలుడు వారం క్రితం కరీంనగర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. తొలుత కరీంనగర్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, శస్త్రచికిత్స క్లిష్టమై అధిక వ్యయం అవుతుందని వైద్యులు తెలిపారు.దీంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తల్లిదండ్రులు వారం తరువాత పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను సంప్రదించారు. వెంటనే స్పందించిన సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ బాలుడిని ఆర్థోపెడిక్ వైద్యులకు చూపించారు. పరీక్షల్లో బాలుడి కుడి టిబియా ఎముక వెనుక మధ్య భాగంలో తుక్కుతుక్కుగా విడిపోయిన అవల్షన్ ఫ్రాక్చర్ ఉన్నట్లు, అలాగే మోకాలి లోపలి భాగంలో గాయాలు ఉన్నట్లు గుర్తించారు.తదుపరి ఈరోజు బాలుడికి టైటానియం స్క్రూలతో క్లిష్టమైన ఓపెన్ రిడక్షన్ అండ్ ఇంటర్నల్ ఫిక్సేషన్ (ూ=×ఫీ) శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించి ప్రాణాలను రక్షించారు. ఈ శస్త్రచికిత్సలో సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కుమార్ గౌడ్, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ వినయ్ కుమార్, అనస్థీషియా వైద్యుడు డాక్టర్ రామం పాల్గొన్నారు. ఈ విజయవంతమైన శస్త్రచికిత్సలో భాగమైన వైద్య బృందాన్ని, ఓటీ సిబ్బందిని సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ అభినందించారు.ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ, ఆసుపత్రిలో నవజాత శిశు కేంద్రం, 2డి ఎకో, ఆధునిక లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు, యూరాలజీ, రూట్ కెనాల్ వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ఆసుపత్రిలో ఎవరైనా సానిటేషన్, వాష్‌రూమ్ శుభ్రత లేదా ఇతర సేవల పేరుతో డబ్బులు అడిగినా వెంటనే నర్సింగ్ సూపరింటెండెంట్, ఆర్ఎంఓ లేదా సూపరింటెండెంట్‌ను సంప్రదించాలని తెలిపారు. ఫిర్యాదులను కంప్లైంట్ బాక్స్‌లో కూడా నమోదు చేయవచ్చని చెప్పారు.ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే అన్ని సేవలు ఉచితమని, ఎవరికి లంచం ఇవ్వవద్దని సూపరింటెండెంట్ స్పష్టం చేశారు.



# పచ్చని గ్రామంలో రాజకీయ చదరంగలా మారుస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**ఇబ్రహీంపట్నం, 18 ఏప్రిల్ నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం మేడిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిప్పు పెట్టి చిచ్చు పెడుతున్నారని రాచర్ల వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. యాచారం మండల కేంద్రంలో డీఎస్ఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచర్ల వెంకటేశ్వర్లు, మస్కు నరసింహ, ముత్యాల వెంకట్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. ఫార్మా భూ సేకరణలో ఎన్నో అవకతవకలు జరిగిన విషయం వాస్తవమని అన్నారు, యాచారం మండలన్ని ఫార్మా భూముల విషయంలో నీరు పేదలని వారి అస్థిత్వాన్ని నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. భూ సేకరణలో రైతుల నుండి లక్షల్లో తీసుకొని ఫార్మా కంపెనీలకు కోట్ల రూపాయల కు విక్రయించారని ఆరోపించారు. నువ్వు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే ఫార్మాసిటీ కొరకు ప్రజల నుండి బలవంతపు భూసేకరణ జరిగిందని అక్రమంగా ప్రజల నుండి భూసేకరణ జరిగినప్పుడు నీపై చెప్పులు విసిరిన సంగతి మర్చిపోయావా అని అన్నారు. మూడుసార్లు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా గెలిచి ఏమి చేయలేకపోయారు, మల్ రెడ్డి రంగారెడ్డి కేవలం 40,000 ఓట్ల మెజారిటీతో గెలవడమే కాకుండా ప్రజల ప్రేమను పొందాడు అధికారం వచ్చి రెండున్నర సంవత్సరాల కాలంలోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తుంటే చూసి తట్టుకోలేక తండ్రి కొడుకులు ఇద్దరు కలిసి దారుణాలకు పాల్పడుతున్నారు ఖబర్దార్ మంచిరెడ్డి కిషన్ రెడ్డి( బంటి) ఇంకొకసారి మా ఎమ్మెల్యే పైన అవాంజిత వాక్యాలు చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మీకు సరైన బుద్ధి చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటే శ్రీశైలం, సంగెం రాజు, దూస రమేష్, చిత్ర శేఖర్, వెంకట్ రెడ్డి, ముచర్ల సంపత్ కుమార్, తిరుమలేశ్, నెర్రె శ్రీశైలం, దెంది మధుకర్ రెడ్డి, సంగెం మల్లేష్, ఆడాల గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ మోడెం వంశీని మరియు డివి శంకర్రావుని అభినందించిన తలసాని శ్రీనివాస్ యాదవ్

## - జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్‌ప్రతినిధి 18.**

హైదరాబాద్ రాష్ట్రంలో తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్, జూనియర్ మరియు మాస్టర్స్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ గారు ఇంటర్నేషనల్ పోటీలలో విజయం సాధించిన క్రీడాకారులకు సన్మానం చేస్తున్న సందర్భంలో మోడెం వంశీకి మరియు నేషనల్ గోల్డ్ మెడలిస్ట్ డివి శంకర్రావు గారిని సాలువాతో సత్కరించి ఘనంగా అభినందించడం జరిగింది. ఇంతటి విజయాలు సాధించిన వీరిద్దరూ భవిష్యత్తులో కూడా ఇంకా మరెన్నో విజయాలను కూడా సాధిస్తూ ఎంతమంది క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తూ ఇండియాకి కీర్తి ప్రతిష్ట తీసుకురావాలని వారి సందర్భంగా మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి మల్లేష్ గారు, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్, ప్రధాన కార్యదర్శి, జివి రామిరెడ్డి, జిల్లా కోశాధికారి, మహంతి వెంకటకృష్ణాజి, మరియు జిల్లా క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# ఉప్పరిగూడ గేటు వద్ద బస్సులు ఆపాలని డిపో మేనేజర్ సుజాత కి వినతి పత్రం

**ఇబ్రహీంపట్నం, 18 ఏప్రిల్ నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, ఉప్పరిగూడ గేటు దగ్గర బస్సులు ఆపడం లేదని గ్రామస్తులు గ్రామ సర్పంచ్ కావ్య వెంకట్ రెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ సుజాత కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గ్రామంలోని ప్రజలు ప్రతిరోజు బస్సులు ఉప్పరగూడ గేటు దగ్గర ఆపడం లేదా అని ఇబ్బందులకు గురి కావడంతో బిజెపి రాష్ట్ర నాయకులు పోరెడ్డి అర్జున్ రెడ్డికి చెప్పిన వెంటనే గ్రామ సర్పంచ్ కావ్య వెంకటరెడ్డి ఉపసర్పంచ్ డిపో మేనేజర్ కి వినతిపత్రం అందించారు ఇబ్రహీంపట్నం డిపో నుండి ఫస్ట్ స్టాప్ హైదరాబాద్ నుండి లాస్ట్ స్టాప్ కాబట్టి ఉప్పరి గూడా కూడా గేటు వద్ద బస్సులు ఆపాలని కోరారు. డిపో మేనేజర్ సుజాత తక్షణమే స్పందించి ఉప్పరగూడ స్టాపు వద్ద బస్సులు ఆపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, గ్రామ పెద్దలు ఏను వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు ఏను లావణ్య శేఖర్ రెడ్డి, నరుకుడు మహేందర్, మడుపు పద్మ మునేధర్, బిజెపి మండల ఉప అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు జక్కుల శివకుమార్ యాదవ్, బిజెపి బూత్ అధ్యక్షులు ఎంపాల ప్రభాకర్ రెడ్డి, నల్లోల నవీన్ కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# అంగన్వాడి టీచర్లకు సెల్ ఫోన్లు పంపిణీ కార్యక్రమం మరియు గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతల కార్యక్రమంలో పాల్గొన్న

## - ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఐటిడిఎ పిఓ రాహుల్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్‌ప్రతినిధి 18.**

భద్రాచలం నియోజకవర్గం దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో అంగన్వాడి టీచర్లకు సెల్ ఫోన్లు పంపిణీ కార్యక్రమం మరియు గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతల కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఐటిడిఎ పిఓ రాహుల్ మాట్లాడుతూ మొబైల్, ఫాస్ట్ ఫుడ్లకు దూరంగా పిల్లలు - అధికారులు సూచన చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రతిరోజూ తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలను చేర్చడం అత్యంత అవసరమని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు గారు అన్నారు. దుమ్ముగూడెం మండలం నరసాపురం గ్రామంలోని రైతు వేదికలో మరియు చర్ల మండలం త్యాగడ గ్రామపంచాయతీ రైతు వేదిక ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ పక్వాడ్ మరియు పోషణ అభియాన్ పథకంలో చిరుధాన్యాల్లో విటమిన్లు, ప్రోటీన్లు, ఖనిజ లవణాలు సమృద్ధిగా ఉండి పిల్లల ఎదుగుదలకు, రక్తవృద్ధికి, రోగనిరోధక శక్తి పెంపుకు ఎంతో సహాయపడతాయని తెలిపారు. చిన్నారులకు ప్రతిరోజూ పౌష్టికాహారం అందించడం ద్వారా వారి శారీరక మరియు మానసిక అభివృద్ధి మెరుగుపడుతుందని అన్నారు. జంక్ ఫుడ్స్ దూరంగా ఉంచాలని, చిప్స్, కురుకురే వంటి పదార్థాల బదులు శనగలు, పప్పులు, పల్లీలు, పండ్లు వంటి ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఫాస్ట్ ఫుడ్ వినియోగం తగ్గించి ఇంట్లో తయారు చేసిన సహజ ఆహారాన్ని మాత్రమే పిల్లలకు ఇవ్వాలని తెలిపారు. చిన్నారులను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచి, బయట ఆడుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.పిల్లలకు సమయానికి టీకాలు వేయించడం, తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయం గడపడం ద్వారా వారి మేధస్సు మరియు వ్యక్తిత్వ అభివృద్ధికి దోహదం చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఐటిడిఏ పీవో బి. రాహుల్ గారు మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో" కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని, ఆడపిల్లల పట్ల వివక్ష చూపకూడదని సూచించారు. గర్భిణీ స్త్రీలు లింగ నిర్ధారణ కోసం స్కానింగ్ చేయించడం చట్టవిరుద్ధమని, ప్రతి బిడ్డకు ప్రభుత్వం సమాన అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతం నిర్వహించి, బేటి బచావో బేటి పడావో కిట్లు పంపిణీ చేశారు. అలాగే అంగనవాడి టీచర్లకు మొబైల్ ఫోన్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిడబ్ల్యువో స్వర్ణలత, తహసీల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో వివేక్, సిడిపిఓ జ్యోతి, మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, ఏపీఎం జగదీష్, మాజీ జెడ్పిటిసి సత్యనారాయణ, సర్పంచులు మరియు వివిధ గ్రామాల మహిళలు, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ప్రోగ్రామ్ ఇంచార్జీ ఎం డి నవాబ్







## జాతీయ స్థాయిలో సాయి జీనియస్ హై స్కూల్ కు ఉత్తమ పాఠశాల ప్రిన్సిపాల్ చౌకి సుధా రమేష్ కు గౌరవం

**కోరుట్ల ఏప్రిల్ 18: నేషనలిస్ట్ వాయిస్**

కోరుట్ల సాయి జీనియస్ హైస్కూల్ ప్రొఫైల్ పబ్లిషర్స్ ముంబాయి కరికులం సమర్థవంతంగా అమలు చేయడం లో జాతీయ స్థాయిలో ఉత్తమ పాఠశాల ప్రిన్సిపాల్‌గా ఎంపికైన చౌకి సుధా రమేష్ అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. ఈ పురస్కారాన్ని హైదరాబాద్ లోని నోవిటాల్ కన్వెన్షన్ లో బహూకరిం చారు. వారి విశిష్ట నాయకత్వం, అంకితభావం, విద్యా రంగంపై నిబద్ధతతో ఘనత సాధ్యమైందని విద్యా వర్గాలు ప్రశంసిస్తున్నాయి. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, సాధన, నాణ్యమైన బోధన, సృజనాత్మక విద్యా అమలు ప్రశంసనీయం. ఈ సందర్భంగా సాయి జీనియస్ హైస్కూల్ కరెస్పాండెంట్ చౌకి సుధా రమేష్ మాట్లాడుతూ "ఇది మా పాఠశాలకు గర్వకారణం. ఈ ఘనతకు సహకరించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞత లు తెలిపారు. సుధా రమేష్ మరిన్ని విజయాలు సాధిస్తాశీ అని ఆశిస్తున్నట్లు తెలిపారు. టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బంది కలిసి చౌకి సుధా రమేష్ అభినందిస్తూ సన్మానించారు.




# మట్టి పరిమళం మట్టి తాళం
# గ్రంథాల పరిచయ సభ విజయవంతం

### జానపద సంస్కృతి, కళల వైభవాన్ని ప్రతిబింబించిన విశిష్ట వ్యాస సంకలనాలు

**నేషనలిస్ట్ వాయిస్-చండూరు/ హైదరాబాదు ఏప్రిల్ 18**

తెలుగు జానపద సాహిత్యంలోని సంస్కృతి, సంప్రదాయాలు,కళల సమగ్ర రూపాన్ని ప్రతిబింబించే "మట్టి పరిమళం"(జానపద సంస్కృతి), "మట్టి తాళం" (జానపద కళలు) వ్యాస సంకలనాల పరిచయ సభ శనివారం ఆన్లైన్ వేదిక (జూమ్)లో విజయవంతంగా నిర్వహించబడింది. ప్రముఖ సాహితీవేత్త నల్గొండ జిల్లా చండూరు పట్టణానికి చెందిన అధ్యాపకులు డా. ఇడికోజు శ్రీనివాసాచారి సంపాదకత్వంలో వెలువడిన ఈ గ్రంథాలు జానపద సాహిత్యంలోని విభిన్న పార్శ్వాలను లోతుగా పరిశీలిస్తూ,గ్రామీణ జీవన విధానం,ఆచారాలు, విశ్వాసాలు,సంప్రదాయాల సమగ్ర చిత్రాన్ని ఆవిష్కరిస్తున్నాయని సభలో వక్తలు పేర్కొన్నారు. ముఖ్య వక్తగా పాల్గొన్న ఆచార్య దార్ల వేంకటేశ్వరరావు హైదరాబాద్ విశ్వవిద్యాలయం ఆచార్యులు మాట్లాడుతూ, "మట్టి పరిమళం" గ్రంథం గ్రామీణ సంస్కృతి, పండుగలు,ఆచారాలు,ప్రజల జీవన శైలిని సమగ్రంగా ప్రతిబింబిస్తూ జానపద సంస్కృతికి అద్దం పడుతుందని అభిప్రాయపడ్డారు. జానపద జీవనంలోని సున్నిత భావాలను రచయితలు శాస్త్రీయ దృష్టితో విశ్లేషించిన తీరు ప్రశంసనీయమని పేర్కొన్నారు. డాక్టర్ ఎస్. రఘు,ఉస్మానియా విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్,పాఠ్య ప్రణాళిక సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ, "మట్టి తాళం" గ్రంథం జానపద కళల వైవిధ్యాన్ని, కళాకారుల జీవన పోరాటాన్ని, సంప్రదాయ కళారూపాల సామాజిక ప్రాధాన్యతను స్పష్టంగా ఆవిష్కరిస్తుందని విశ్లేషించారు. ఈ గ్రంథం జానపద కళల పరిరక్షణకు, అధ్యయనానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ రెండు గ్రంథాలు జానపద సాహిత్యంపై పరిశోధనలు చేసే విద్యార్థులు, పరిశోధకులకు ప్రామాణిక గ్రంథాలుగా నిలుస్తాయని, భవిష్యత్తులో ఈ రంగంలో మరిన్ని అధ్యయనాలకు మార్గదర్శకంగా ఉపయోగపడతాయని వక్తలు అభిప్రాయపడ్డారు. గ్రామీణ సంస్కృతిని సంరక్షించడంలో ఈ గ్రంథాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని తెలుగు భాషా చైతన్య సమితి,ద్వానా సాహితీ కుటీరం,మహిళా భారతి సంయుక్తంగా నిర్వహణ బాధ్యతలను చేపట్టింది. కార్యక్రమ సమన్వయకర్తగా డాక్టర్ ఎడ్ల కల్లేశ్,కార్యదర్శి,తెలుగు భాషా చైతన్య సమితి సమర్థవంతంగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి తెలుగు టీవి సాంకేతిక సహకారం అందించింది. సభలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి సాహిత్య మిత్రులు,అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని,గ్రంథాలపై జరిగిన విశ్లేషణాత్మక చర్చలను ఆసక్తిగా ఆలకించారు. జానపద సాహిత్యం,సంస్కృతి, కళల పరిరక్షణలో "మట్టి పరిమళం మట్టి తాళం" గ్రంథాలు విశిష్ట స్థానం సంపాదించనున్నాయని, ఈ తరహా కార్యక్రమాలు సాహిత్య చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని సభలో అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

## ఈ విద్యా సంవత్సరానికైనా డిగ్రీ కళాశాలలో మాథ్స్,సైన్స్ గ్రూపులు ఏర్పాటు చేసేనా ?

**నేషనలిస్ట్ వాయిస్-చండూరు మండలం ఏప్రిల్ 18**

నల్గొండ జిల్లా చండూరు మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత కొన్ని సంవత్సరాలుగా మాథ్స్ సైన్స్ గ్రూపులు లేక విద్యార్థులు జిల్లా కేంద్రమైన నల్గొండకు వెళు _్నారు. ఇంటర్ పూర్తి చేసి నూతనంగా డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి విద్యార్థులకు మాథ్స్,సైన్స్ గ్రూపులు చండూరులో లేవని ఇతర కాలేజీలకు వెళ్లడం జరుగుతుంది. దీనిపై మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మహాత్మా గాంధీ యూనివర్సిటీ అధికారులు దృష్టి సారించి విద్యా సంవత్సరానికి మాథ్స్,సైన్స్ గ్రూపులు విద్యార్థులకు అందుబాటులోకి వచ్చే విధంగా చూడాలని విద్యార్థులు కోరుతున్నారు.




## అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం

**నేషనలిస్ట్ వాయిస్-చండూరు మండలం ఏప్రిల్ 18**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఏసీడీపీఓ వెంకటమ్మ, మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,మున్సిపల్ కమిషనర్ ఎల్.మల్లేశం హాజరయ్యారు. వెంకటమ్మ మాట్లాడుతూ పోషణ పక్షం సందర్భంగా పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ఏ విధంగా తీసుకోవాలి,తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు గల పదార్థాలను గురించి అదేవిధంగా,ఒక గర్భిణీ గర్భాదారణ నుంచి రెండు సంవత్సరాల పిల్లల వరకు జరిగే అభివృద్ధి గురించి వారిలో జరిగే ప్రేరణ గురించి అభివృద్ధి మైలురాళ్ల గురించి వివరించడం జరిగినది. చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని తెలియజేయడం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ బాలింతలు, చిన్న పిల్లలకు పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా పుడతారా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం వైస్ చైర్మన్ భూతరాజు దశరథ,కౌన్సిలర్లు తేలుకుంట్ల. రాజకుమారి,బుషిపాక.వాసు,కటకం.రమేష్,కొండ్రెడ్డి.మధు, కల్మికొండ. పారిజాత, కో ఆప్షన్ సభ్యులు అంగన్వాడి సూపర్వైజర్ యాదమ్మ, టీచర్లు సునీత, కేదారి, జగదీశ్వరి, సత్తెమ్మ,కళమ్మ,విజయనిర్మల, సునీత,ఆయా-సంధ్య, మంగమ్మ ,మెహబూబీ, ఆశా వర్కర్లు-జ్యోతి,సంతోష,తరుణి,వేదవతి,రాధా,దుర్గ, వి బి కే, బాలింతలు,పిల్లలు పాల్గొనడం జరిగినది.



## మహిళా బిల్లుకు ఆమోదం - డీలిమిటేషన్ వద్దు

### డీ లిమిటేషన్ సవరించి అన్ని పార్టీల ఆమోదంతో బిల్లును ప్రవేశపెట్టాలని,,, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు. నూతి సత్యనారాయణ గౌడ్. డిమాండ్ చేశారు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ఏప్రిల్ 18**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్లమెంట్ లో జరిగిన సంఘటన లో భాగంగా మహిళా రిజర్వేషన్ బిల్లును డీ లిమిటేషన్ బిల్లు రెండింటిని బిజెపి మోడీ ప్రభుత్వం హడావుడిగా దొడ్డిదారిన నెగ్గించేందుకు , మోసపూరిత ఆలోచన చేసి బిల్లును పాస్ చేయించుకునేందుకు కుట్ర పన్నింది అని వారు ఆరోపించారు. ఇట్టి బిల్లును కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు రాహుల్ గాంధీ నేతృత్వంలో అన్ని విపక్ష పార్టీల ను కలుపుకొని జరిగే నష్టాన్ని వ్యతిరేకిస్తూ, విపక్ష పార్టీల ను దేశంలో అన్ని రాష్ట్రాల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని దక్షిణాది రాష్ట్రాలకి మరియు చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా అందరి అభిప్రాయాలను సేకరించి, వారి సలహాలు తీసుకొని బిల్లు పెడితే ఎవరికి నష్టం జరుగ కుండా చూడాలని వారు అన్నారు. గతంలోనే 2023లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు రాష్ట్రపతి ఆమోదముద్ర పొందింది. వారు సంతకం చేశారు. అట్టి ఆమోదముద్ర పొందిన బిల్లును మరలా తీసుకొచ్చి విపక్ష పార్టీల ను మరియు దేశ ప్రజలను మోసం చేసే విధంగా ఎన్ డి ఏ వారు కుట్ర పన్నారు అని వారు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కల్వకుంట్ల గోపాలరావు , జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తూములూరి లక్ష్మీ నరసింహారావు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కిలారు అనిల్ కుమార్, నగర కాంగ్రెస్ అధికార ప్రతినిధులు బూర్లె లక్ష్మీనారాయణ, ఏలూరు శ్రీనివాసరావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.



## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**పెద్దపల్లి జిల్లా: ఏప్రిల్ 18 (నేషనలిస్ట్ వాయిస్ప్రతినిధి):**

పెద్దపల్లి జిల్లా ఎన్టిపిసి రాజీవ్ రహదారి లేబర్ గేటు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఘటన స్థలానికి చేరుకున్న ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్ కిరణ్ పరిశీలించి వివరాలు సేకరిస్తున్నారు. మృతుడి పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. గుర్తింపు కోసం పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు కూడా తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. రహదారిపై వేగంగా వెళ్తున్న వాహనాలు, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగా ప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనపై పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది.





## కబరస్థానలో ముళ్ళపొదలు తొలగింప చేస్తున్న సర్పంచ్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ఏప్రిల్ 18**

శనివారం గ్రామ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ పంచాయతీ పరిధిలో ఉన్న కబుర్ స్తానకు వెళ్లే దారి మరియు కభర స్థానలో ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలు తొలగించడం జరిగింది మరియు మిషన్ భగీరథ పనులు పరిశీలించడం జరిగింది పెద్దమ్మ తల్లి గుడి నుండి జగన తండా రోడ్డు వరకు జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించడం జరిగింది, డ్రైనేజీ పనులు చేపీయడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి అనురాధ మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





## తెలంగాణ అస్తిత్వాన్ని కించపరిస్తే సహించేది లేదు

### - వనపర్తిలో భగ్గుమన్న నిరసన!!

**నేషనలిస్ట్ వాయిస్వనపర్తి జిల్లా ప్రతినిధి**

పార్లమెంట్ వేదికగా తెలంగాణ ఏర్పాటును అవమానపరిచేలా బిజెపి ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ, వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద లక్కాకుల సతీష్ నేతృత్వంలో భారీ నిరసన కార్యక్రమం జరిగింది. తేజస్వీ సూర్యతో పాటు, తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో విఫలమైన రాష్ట్ర బిజెపి ఎంపీల దిష్టిబొమ్మలను నిరసనకారులు దహనం చేశారు. ఈ సందర్భంగా లక్కాకుల సతీష్ మాట్లాడుతూ, 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి, ప్రాణ త్యాగాలను గౌరవిస్తూ లిశ్రీమతి సోనియా గాంధీలి సాహసోపేతమైన నిర్ణయం తీసుకోవడం వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని గుర్తుచేశారు. అవమానకర పోలిక:లి దేశ విభజన నాటి రక్తపాతంతో, ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన తెలంగాణను పోల్చడం కోట్లాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని మండిపడ్డారు. "తెలంగాణ రాష్ట్రం అనేది అమరవీరుల త్యాగాల ఫలం. అటువంటి పవిత్రమైన పోరాటాన్ని భారత విభజనతో పోల్చడం తేజస్వీ సూర్య అజ్ఞానానికి నిదర్శనం. వెంటనే ఆయన తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి."లక్కాకుల సతీష్ . బహిరంగ క్షమాపణ:లి తెలంగాణ సమాజానికి తేజస్వీ సూర్య వెంటనే క్షమాపణ చెప్పాలి. లిబిజెపి ఎంపీల మౌనం:లి పార్లమెంట్‌లో తెలంగాణను అవమానిస్తుంటే నోరు మెదపని రాష్ట్ర బిజెపి ఎంపీలు రాజీనామా చేయాలి. ఈ కార్యక్రమం లో లక్కాకుల సతీష్ , బాపంపల్లి వెంకటేష్ , బోయ మురళి ,రాజా నర్సింహ , జిల్లా ఆర్టీఏ సభ్యులు జహాగీర్, మార్కెట్ డైరెక్టర్ లతీఫ్ , సూరి ,అయూబ్ ఖాన్ , వసీం , ఇర్ఫాన్ , పాషా ,యదిగిరి జయానంద్ , తిరుపతి , కందికొండ శ్రీను బురనుద్దీన్ ,వినోద్ చారి ,షేక్ బషీర్, మన్సూర్ , అస్లాం ,ఆర్టీ కిరణ్ ఫాజిల్ , వక్ఫ్ బోర్డు సభ్యులు సలీం , ఎన్ ఎస్ యు ఐ నాయకులు బి. శ్రీకాంత్ , అనిల్ , అబ్రార్ , నరేష్ , మతీన్ ,రాజు , అశోక్ , అమర్ , యాసిన్ , శరత్ , తదితరులు పాల్గొన్నారు.



మన నేషనలిస్ట్ వాయిస్ RNI : TGTEL / 25 / A4284


# మహిళా లోకానికి , దేశానికి ఏప్రిల్ 17 బ్లాక్ డే

- ప్రజలకు మేలు చేసే బిల్లులను అడ్డుకోవడమే కాంగ్రెస్ నైజం...
- బిల్లును వ్యతిరేకించి మహిళలు చట్టసభల్లోకి రాకుండా కాంగ్రెస్ అడ్డుకుంది. అవమానించింది.
- ఇండియా కూటమి, కాంగ్రెస్ లు కలిసి బిల్లును ఓడించాయి.. మహిళలను ఓడించాయి...
- బిజెపి జిల్లా అధ్యక్షులు గంగా డి కృష్ణారెడ్డి....

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

మహిళా లకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే, నారీ శక్తి వందన్ అధినియం బిల్లును కాంగ్రెస్ , ఇండియా కూటమి అడ్డుకొని మహిళలకు తీవ్ర అన్యాయం చేశాయని, ఏప్రిల్ 17 దేశానికి, మహిళా లోకానికి చీకటి రోజు లాంటిదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మహిళా బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్, ఇండియా కూటమి తీరును నిరసిస్తూ హుజురాబాద్ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజున బిజెపి శ్రేణులు నల్ల జెండా లతో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మేలు చేసే ఏ చట్టాన్ని అయిన వ్యతిరేకించడం కాంగ్రెస్ పార్టీ నైజమన్నారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే కాంగ్రెస్ ఓర్వ లేకపోయిందని ఘాటుగా విమర్శించారు.. దశాబ్ద కాలంగా పెండింగ్లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ ఏప్పుడు కూడా సహకరించిన పాపన పోలేదన్నారు. కాంగ్రెస్ మొదటినుంచి మహిళా వ్యతిరేకే అన్నారు. విపక్షాల అసలు స్వరూపం బయటపడిందని, మహిళలకు ద్రోహం చేస్తుంది ఎవరో దీంతో బహిర్గత మైందన్నారు. నారీశక్తికి పెద్దపీట వేస్తూ, దేశాభివృద్ధిలో మహిళలను భాగస్వామ్యులు చేయాలన్న ప్రధాని మోదీ దృఢ సంకల్పానికి విపక్షాలు మరోసారి అడ్డు పడ్డాయన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రతిపక్షాలు వ్యతిరేకించి మహిళా వ్యతిరేకత వైఖరిని బహిర్గతం చేసుకున్నయన్నారు. కాంగ్రెస్, ఇండియా కూటమి పార్లమెంటు సాక్షిగా మహిళా హక్కులను బాల రాయడం వారి ద్వంద నీతికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ ఇండియా కూటమి బిల్లును వ్యతిరేకించాయని తెలిపారు. చారిత్రక బిల్లును అడ్డుకొని కాంగ్రెస్, ఇండియా కూటమి లు చరిత్రలో మహిళా ద్రోహులుగా మిగిలిపోయారని ఆయన ఘాటుగా విమర్శించారు. డీలిమిటేషన్, మహిళల 33 శాతం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వ్యవహరించిన కాంగ్రెస్ ను దేశం ఎప్పటికీ క్షమించదని, ముఖ్యంగా మహిళలు కాంగ్రెస్ , ఇండియా కూటమి మహిళల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మహిళల విషయంలో ముసలి కన్నీరు కారుస్తున్నారని , అసలు కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ఆరూ గ్యారెంటీలతో మహిళలను తీవ్రంగా మోసం చేశారని ఆయన మండిపడ్డారు. తులం బంగారం, ప్రతినెల 2500, కళాశాల విద్యార్థినిలకు స్కూటీలు ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయని, మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ కు , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మహిళల గురించి మాట్లాడే హక్కు లేదని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు మండల అధ్యక్షులు పారుపల్లి కొండల్ రెడ్డి కందుకల సర్పంచ్ ముప్పుమహేష్ జిల్లా కౌన్సిల్ నెంబర్ రావులవేణు జిల్లా కార్యవర్గసభ్యులు గంగిశెట్టిప్రభాకర్ పట్టణ కౌన్సిలర్లు పంజాలమనోజ్ కొండ ప్రశాంతి మురళి కొలుగూరి సుమలత సుమన్ తూర్పాటి లక్ష్మీదుర్గ పైళ్లవెంకట్రెడ్డి గంగిశెట్టిరాజు యాంసానిశశిధర్ కందుగుల సర్పంచ్ ముప్పుమహేష్, రావుల పున్నంచందర్, ధర్మరాజు పల్లి ఉపసర్పంచ్ ఆవుల రాజ్ కుమార్, నరాల రాజశేఖర్ తిప్పబతిని రాజు యాళ్ల సంజీవరెడ్డి సబ్బని రమేష్ గంటసంపత్ కొల్లిపాకశ్రీనివాస్ కొలిపాక వెంకటేష్ కొలుగూరిఅనిల్ ఎర్రశ్రీధర్ కుతాడి కుమారస్వామి గోవిందుల భాస్కర్ గోట్టే రవీందర్ సబ్బనిమాధవి కుసుమసమ్మయ్య మొలుగూరిఅపర్ణ నగేష్ బెజ్జంకి రాజేందర్ మొలుగూరి రాజు క్యాసవెంకటేష్ నీలంరవీందర్ పురాణంశ్రీనివాస్ బండారు లావణ్య, బైరెడ్డి సంపత్ రెడ్డి ,పోచంపల్లి సహదేవ్, గాజే ఓదెలు, మెదవేని కుమార్,అనిల్, రఘుపతిరెడ్డి, కిరణ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**కరీంనగర్ లో బిజెపి శ్రేణుల నిరసన..**

మహిళా రిజర్వేషన్ బిల్లు పట్ల కాంగ్రెస్ , ఇండియా కూటమి వ్యవహరించిన తీరును నిరసిస్తూ కరీంనగర్ బీజేపీ శ్రేణులు తెలంగాణ చౌకలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్, ఇండియా కూటమికి వ్యతిరేకంగా ఈ సందర్భంగానినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డిప్యూటీ మేయర్ సునీల్ కుమార్ పార్లమెంటులో కాంగ్రెస్ , ఇండియా కూటమి మహిళా బిల్లును వ్యతిరేకించిన విధానంపై మండిపడ్డారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పిస్తామంటే హర్షించాల్సిన ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేసి బిల్లును అడ్డుకొని వీగిపోయేలా చేయడం సరికాదన్నారు. మహిళల పట్ల కాంగ్రెస్, ఇండియా కూటమికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో ఈ బిల్లు అంశంతో తేటతెల్లమైందన్నారు. కాంగ్రెస్, ఇండియా కూటమి మహిళ లోకానికి తీవ్ర అన్యాయం చేశాయన్నారు. మహిళా బిల్లును వ్యతిరేకించి కాంగ్రెస్, ఇండియా కూటమి చరిత్రలో మహిళా ద్రోహులుగా మిగిలిపోయారని విమర్శించారు. మహిళలను చట్టసభల్లోకి రాకుండా అడ్డుకోవడం కాంగ్రెస్ కే చెల్లిందని ఈ సందర్భంగా వారు ఘాటుగా వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించి విపక్షాలు క్షమించరాని తప్పు చేశాయని మండిపడ్డారు. తప్పకుండా శిక్ష అనుభవిస్తాయని, మహిళలకు ఆ పార్టీలు సమాధానం చెప్పాలన్నారు. మరోవైపు మహిళా బిల్లును అడ్డుకోవడం ఘోర పాపమని, పైగా సంబరాలు చేసుకోవడం ఏంటని వారు ప్రశ్నించారు.

# నిమ్మాని వెంకటాచారీ దశ దిన కర్మ కార్యక్రమం లో పాల్గొన్న భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ఏప్రిల్ 18**

శనివారం. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ 28 వ వార్డు కి చెందిన తన మిత్రుడు అక్కినేపల్లి దేవయ్యా చారి మామ అయినా నిమ్మాని వెంకటాచారీ దశదిన కర్మ కార్యక్రమం వారి స్వగ్రామం అయినా కూసుమంచి మండలం పెరిక సింగారం గ్రామం లో వారి స్వగృహం నందు జరగగా ఆ కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళ్ళు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ సందర్భంగా వారితో పాటు మేళ్లచెరువు సురేష్,అవినాష్,భద్రా చారీ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉదయ్ సామినేని

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ఏప్రిల్ 18**


ఖమ్మం :- కార్యదీక్షకు నిజమైన ప్రతిరూపంగా, ప్రజా సంక్షేమం, అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా ఖమ్మం నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలిపిన కృషివలయుడు, నిరాడంబరుడు, అజయ్ అన్నా అంటే ఒక భరోసాగా నిలిచే వ్యక్తి తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా యువజన విభాగం నాయకులు ఉదయ్ సామినేని హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉదయ్ సామినేని మాట్లాడుతూ యువతకు ఐకాన్ గా, పేద, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న పువ్వాడ అజయ్ అన్న ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, అజయ్ అన్న పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించాలని యువతకు ఉదయ్ పిలుపునిచ్చారు.



# తెలంగాణ సెక్రటేరియట్లోకి వెళ్లకుండా అడ్డుకోవడం సిగ్గుచేటు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ఏప్రిల్ 18**

ఖమ్మం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ పిలుపుమేరకు తెలంగాణ వ్యాప్తంగా వందల మంది ఉద్యమకారులతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని హైదరాబాద్ సెక్రెటరీ భవనం ముట్టడి లో భాగంగా ఖమ్మం నుండి ఉద్యమకారులు రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు , ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య ఆధ్వర్యంలో బయలుదేరి వెళ్లారు . తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని రెండు నెలల్లో అమలు చేయాలని గౌరవ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది ఈ నెల 23వ తారీకు రెండు నెలల గడువు ముగుస్తున్నది ప్రిన్సిపల్ సెక్రటరీ కి వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన తెలంగాణ ఉద్యమకారులను అరెస్టు చేయడని తీవ్రంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు ఖండించారు . తెలంగాణ కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను తెలంగాణ సెక్రటేరియట్లోకి వెళ్లకుండా అడ్డుకోవడం సిగ్గుచేటు అని మండిపడ్డారు . అరెస్టు చేసి వివిధ స్టేషన్లో పెట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే తెలంగాణ ఉద్యమకారుల కు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి , తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఐడెంటి కార్డు ఇవ్వాలి , ఉద్యమకారులకు ప్రతినెల స్వతంత్ర సమరయోధులకు ఇస్తున్నట్లు 25 వేల పెన్షన్ ఇవ్వాలి , తెలంగాణ ఉద్యమకారులకు నివాసయోగ్యమైన 250 గజాల స్థలం మరియు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి , ప్రభుత్వము చట్టబద్ధత కలిగిన కమిటీని ఏర్పాటు చేయాలి , హైదరాబాదులో తెలంగాణ ఉద్యమకారుల కు తెలంగాణ భవన్ నిర్మాణం కొరకు రెండెకరాల భూమి మరియు 50 కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు బచ్చల పద్మాచారి , పగడాల నరేందర్ , లింగానబోయిన సతీష్ , బత్తిన మధు గౌడ్ , నెలవెల్లి వెంకటేశ్వరావు , భుక్య శ్రీనివాస్ నాయక్ , కొండ్రు రజనీకాంత్ , అజ్మీరావీరన్న , బానోతు రాంబాబు , గొట్టిపర్తి శ్రీనివాస్ , మోత్కూరి వెంకటాచారి , అశోక్ సింగ్ , గాజుల రవి , ఎస్ కే యాకూబ్ , గాలి రాము , ఇనువ శీను , కొట్టే ఉపేందర్ , ఇనువ సుందర్రావు , పసుపులేటి శ్రీనివాస్ , రాజు , బాబురావు తదితరులు పాల్గొన్నారు .





# తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల దరఖాస్తులకు ఆహ్వానం!!

## కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయలక్ష్మి!!

**నేషనలిస్ట్ వాయిస్వనపర్తి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల వనపర్తిలో 2026-27 సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమైనవి కళాశాల ప్రిన్సిపల్లి డాక్టర్ డి. విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. తమ కళాశాలలో బి.ఎ (హెచ్ ఈ పి) బీకాంలో కంప్యూటర్ అప్లికేషన్స్, బీకామ్ జనరల్, బీఎస్సీలో ఎం ఎస్ సి ఎస్, ఎం ఎస్ డి ఎస్, ఎం పి సి, బి జెడ్ సి, ఎం జెడ్ సి, గ్రూపులో అడ్మిషన్స్ కొరకు ఆసక్తి గలవారు తమ టెన్త్, ఇంటర్ మార్క్స్ మెమోలు, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, ఐదు పాస్పోర్ట్ సైజ్ ఫొటోస్ తో కళాశాలలో సంప్రదించ వలసిందిగా తెలిపారు. కాలేజి చిరునామా: అనూస్ కాలేజ్ బిల్డింగ్ నాగవరం తాండ, వనపర్తి. వివరాల కోసం 9603827681, 7995010680, 9618458162 నెంబర్లను సంప్రదించగలరు

# ఆపదలో గురువుకు అండగా పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు!

## - యాభై రెండు వేల ఆర్థిక సహాయం అందజేత


**సుల్తానాబాద్, ఏప్రిల్-18 నేషనలిస్ట్ వాయిస్**

డ్యాన్స్ నేర్పిన గురువు ఆపదలో ఉన్నాడని తెలుసుకున్న విద్యార్థులు మానవతను చాటుకున్నారు. పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం కలిసి అనారోగ్యంతో బాధపడుతున్న డాన్స్ మాస్టర్ అవినాష్కు ఆర్థిక సహాయం అందించారు. ఇటీవల పెరాలసిస్ బారినపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అవినాష్కు తోడుగా నిలవాలని విద్యార్థులు నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి యాభై రెండు వేలు సేకరించి, అవినాష్ తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ,గురువుల పట్ల గౌరవం,కృతజ్ఞత భావం విద్యార్థుల్లో ఉండటం గర్వకారణమని తెలిపారు. ఇలాంటి సహాయక కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయినులు,విద్యార్థులు పాల్గొన్నారు..




# ప్రజా పంపిణీలో అక్రమాలను ఉపేక్షించే ప్రసక్తే లేదు

**నేషనలిస్ట్ వాయిస్చండూరు మండలం ఏప్రిల్ 18**



ప్రజా పంపిణీ లో అక్రమాలను ఉపేక్షించే ప్రసక్తే లేదని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘు నందన్ హెచ్చరించారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా చండూరు పౌర సరఫరాల సంస్థ గిడ్డంగిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ. రేషన్ దుకాణాలకు రవాణా అయ్యే బియ్యం సక్రమగా చేరుతుందా లేదా అని అరా తీశారు. గిడ్డంగిలో ఉన్న నిల్వలను పరిశీలించారు. "సి సి టి వి కెమెరాలు పని చేయకపోవడం ఏంటి" అని ప్రశ్నించారు. బియ్యం చేరవేయడంలో అక్రమాలకు పాల్పడితే గుత్తేదారు లైసెన్స్ రద్దు చేయడానికి కూడా వెనుకాడబోమని రఘునందన్ హెచ్చరించారు.

# దాతల సహకారంతో తాడికల్ దేవాలయాలకు పూర్వ వైభవం

**శంకరపట్నం, ఏప్రిల్ 18 ( నేషనలిస్ట్ వాయిస్ ) :**



కరీంనగర్ జిల్లా, శంకరపట్నం మండల పరిధిలోని తాడికల్ గ్రామంలో ఉన్న ప్రాచీన దేవాలయాలు దాతల సహకారంతో పునర్నిర్మాణం చెంది మళ్లీ పూర్వ వైభవాన్ని సంతరించుకున్నాయి. గ్రామంలోని పురాతన శివాలయం మరియు పోచమ్మ దేవాలయాల అభివృద్ధికి స్థానిక దాతలు ముందుకు రావడంతో, ఆలయాల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. గ్రామానికి ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచిన శివాలయాన్ని కోడూరి సాగర్ స్వంత ఖర్చుతో అభివృద్ధి చేయించారు. ఆలయంలో పునర్నిర్మాణ పనులు, శుభ్రత, అలంకరణ పనులు చేపట్టి భక్తులకు మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్దారు. అలాగే పోచమ్మ దేవాలయ అభివృద్ధి కోసం గుర్రం మల్లారెడ్డి, కర్క ప్రకాష్ రెడ్డి, కీసర సంపత్ లాంటి దాతలు ముందుకు వచ్చి సహకరించారు. పోచమ్మ గుడి పరిసరాల్లో షెడ్ నిర్మాణం, మినీ కంపౌండ్ వాల్, ఫ్లోరింగ్ పనులు చేపట్టి ఆలయ ప్రాంగణాన్ని అందంగా తీర్చిదిద్దారు. ఈ అభివృద్ధి పనులతో గ్రామస్తులు, భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, దాతల సహకారంతో గ్రామ దేవాలయాలు అభివృద్ధి చెందడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. దాతల సేవలను గ్రామస్తులు ఘనంగా అభినందించారు.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656